ఓ వైపు అందం.. మరోవైపు దుర్గంధం

కంకిపాడు సర్వీసు రోడ్డులో

ఉయ్యూరు వద్ద చెత్తకుప్పలు..

జాతీయ రహదారులకు అనుసంధానంగా ఉన్న సర్వీసురోడ్ల నిర్వహణ అటకెక్కింది. పలు చోట్ల ఈ సర్వీస్ రోడ్లు చెత్తకుప్పలుగా మారడంతో పాటు.. అసాంఘిక కార్యక్రమాలకు దారి తీస్తున్నాయి. విజయవాడ- మచిలీపట్నం జాతీయరహదారిలో కంకిపాడు వద్ద సర్వీస్‌రోడ్డులో పచ్చదనం కనువిందు చేస్తుంది. ఉయ్యూరు వద్ద నిర్వహణ సరిగా లేక చెత్తకుప్పలతో దర్శనమిస్తోంది. చిన్నపాటి వర్షానికే నీరు నిలిచిపోతోంది. పచ్చదనం అభివృద్ధి చేయాల్సిన ప్రాంతంలో వ్యర్థాలు పేరుకుంటున్నాయి. - **ఈనాడు, కృష్ణా**

ఉమ్మడి కృష్ణాజిల్లా సబ్ జూనియర్ సాఫ్ట్‌బాల్ జట్ల ఎంపిక

ఎంపికైన విద్యార్థులతో వ్యాయామోపాధ్యాయులు

అవనిగడ్డ, న్యూస్‌టుడే: సెప్టెంబరు 11 నుంచి 13వ తేదీ వరకు బాపట్లలో జరగనున్న అంతర్ జిల్లా సబ్ జూనియర్ సాఫ్ట్‌బాల్ టోర్నమెంట్‌లో పాల్గొనే ఉమ్మడి కృష్ణా జిల్లా సబ్ జూనియర్ బాల, బాలికల జట్లను సోమవారం అవనిగడ్డలో ఎంపిక చేశారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో జరిగిన ఎంపిక పోటీలో 16 మంది చొప్పున బాలిక, బాలుర జట్లను ఎంపిక చేసినట్లు జిల్లా అసోసియేషన్ కార్యదర్శి గమిడి సాంబశివరావు తెలిపారు. వ్యాయామోపాధ్యాయ సంఘం అధ్యక్షుడు బడే వెంకటేశ్వరరావు, కోచ్ రాయన సురేష్, వ్యాయామోపాధ్యాయులు గరికపాటి మారుతి, అప్పికట్ల తాతాజీ, రామారావు, సామర్ల వెంకటసురేష్‌బాబు, చెన్ను రామకృష్ణ పాల్గొన్నారు.

నెల కిందట గన్నవరం సమీపంలో బీబీగూడెం దగ్గర ఏలూరు వైపు వేగంగా వెళుతున్న కంటైనర్ టైర్ పంక్చర్ కావటంతో నియంత్రణ కోల్పోయింది. పక్కనే ఆయిల్ ట్యాంకర్ వెళుతుండగా అదే సమయంలో మధ్యలోకి కారు రావటంతో కారు నలిగి తల్లి, నాలుగేళ్ల కుమారుడు అక్కడికక్కడే మృతిచెందారు. ప్రమాదంలో ఆ వాహనాల ముందు వెళుతున్న ఓ ద్విచక్ర వాహనదారుడు చనిపోయారు.

వారం కిందట కర్ణాటక నుంచి ద్రాక్ష లోడ్‌తో వస్తున్న వ్యాన్ డ్రైవర్ నున్న పరిధిలో బుడపాడు దగ్గర వాహనం అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొన్నారు. ప్రమాదంలో డ్రైవర్ అక్కడే మృతిచెందారు. ● శుభకార్యానికి వెళ్లి తిరిగి వస్తున్న ఓ కారు జక్కంపూడి-గొల్లపూడి మధ్య ముందు వెళుతున్న ద్విచక్ర వాహనాన్ని, కంటైనర్‌ను ఢీకొట్టింది. దీంతో కారులో ఉన్న పురోహితుడు, మరోవ్యక్తి మృతి చెందారు. ● గత మూడు నెలల్లో పది వరకు ద్విచక్రవాహనాలు ప్రమాదాలకు గురికాగా ఐదుగురు చనిపోయారు.

మృత్యువేగం.. తీస్తోంది ప్రాణం

నెత్తురోడుతున్న విజయవాడ బైపాస్...

ఉసురు తీస్తున్న చోదకుల తీవ్ర నిర్లక్ష్యం

ఈనాడు – అమరావతి

విజయవాడ బైపాస్‌పై తరచూ జరుగుతున్న ప్రమాదాలు ప్రయాణికులను బెంబేలెత్తిస్తున్నాయి. కొత్త రహదారి కావటంతో ప్రయాణికులు పరిమితికి మించి వేగంగా వాహనాలు నడపటం, తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరించటమే దుర్ఘటలనకు కారణం అవుతోంది. బైపాస్ అందుబాటులోకి వచ్చినా ఇంకా కొన్ని పనులు అసంపూర్తిగానే ఉండటంతో భవిష్యత్తులో ప్రమాదాలు జరిగేందుకు వీలుంది.

సమస్య 1

ఈ రహదారిలో గంటకు 100 కిలోమీటర్ల వేగంతోనే ప్రయాణించాలి. రహదారి విశాలంగా ఉండటంతో చోదకులు 120-140 కిలోమీటర్ల వేగం మించి వెళుతున్నారు. జంక్షన్లు, టోల్‌ప్లాజాలు, వంతెనలు, కూడళ్ల సమీపంలో కూడా ఆ వేగాన్ని కూడా తగ్గించటం లేదు.

పరిష్కారం

వేగంగా వెళ్లే వాహనాలను హెచ్చరించేందుకు స్పీడ్ డిస్‌ప్లేలు ఏర్పాటు చేయాలి. జంక్షన్లు, టోల్‌ప్లాజాలు, వంతెనలు, కూడళ్ల సమీపంలో నెమ్మదిగా వెళ్లేలా ప్రమాద సూచికలు, హెచ్చరికల బోర్డులు ఏర్పాటు చేయాలి.

సమస్య 2

బైపాస్‌పై చాలా ప్రాంతాల్లో రహదారి పక్కనే వాహనాలు ఆపేస్తున్నారు. రాత్రుళ్లు ఆగిన వాహనాలు కనిపించకపోవటం వల్ల కూడా ప్రమాదాలు జరుగుతున్నాయి.

పరిష్కారం

రాత్రుళ్లు పెట్రోలింగ్ సవ్యంగా జరిగేలా చూడాలి. రహదారి పక్కన వాహనాలు ఆగకుండా లారీ బేల్లోనే ఆగేలా చర్యలు తీసుకోవాలి. రాత్రి వాహనాలను ఆపి డ్రైవర్లకు ముఖం కడిగించి పంపించాలి.

సమస్య 3

జక్కంపూడి-అంబాపురం పాములకాలువ వంతెన నిర్మించక పోవటంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. అన్నివైపుల నుంచి వాహనాలు అక్కడికి రావటంతో పద్మవ్యూహాన్ని తలపిస్తోంది.

పరిష్కారం

ఇక్కడ వంతెన పూర్తయ్యే వరకు నిరంతరం పోలీసులు ఉండి వాహనాలను మళ్లించాలి. పూర్తిస్థాయిలో లైటింగ్ లేదు వెంటనే ఏర్పాటు చేయాలి. వంతెన అందుబాటులోకి వచ్చే వరకు అన్ని దారుల్లో నియంత్రికలు ఏర్పాటు చేయాలి.

నీరు రాకుంది.. కన్నీరు ఆగకుంది

ఆశతో సాగు చేపట్టినా రైతులను వీడని గుబులు

మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే

ఈ ఏడాది ఎల్‌నినో తీవ్ర ప్రభావం చూపిస్తోంది. జలాశయాల్లో నీటి నిల్వలు లేకపోవడం, ఉన్న నీరు తాగునీటి అవసరాలకు వినియోగించాల్సి ఉందని అధికారులు, శాస్త్రవేత్తలు ఊరూరా తిరిగి చెబుతున్నా అన్నదాతలు ఆశతో సాగు చేస్తూనే ఉన్నారు. గతేడాది ఆగస్టు నెలాఖరు వరకు సాగైన విస్తీర్ణంతో పోల్చితే ఈ ఏడాది 12,632 హెక్టార్లు తగ్గింది.

పెడన: చేవెంద్రపాలెంలో ఇంజిన్‌తో నీరు తోడేందుకు రాత్రి సమయంలో పొలానికి వెళ్తున్న రైతులు

జిల్లాలోని ఈ ఖరీఫ్‌లో సాగుకు నీరు ఇచ్చే పరిస్థితులు లేవు. అయినా వరుణుడు కరుణించకపోతాడా? అన్న ఆశతో రైతులు ఇంజిన్లతో కిలోమీటర్ల మేర పైపులు వేసి పంట, మురుగు కాలువలు అన్న తేడా లేకుండా ఎక్కడ నీరు ఉంటే అక్కడ నుంచి సాగు చేస్తూనే ఉన్నారు. అవనిగడ్డ, నాగాయలంక, కోడూరు మండలాల్లో ఆలస్యంగా సాగవుతాయి. ఈ ఏడాది మండలాల్లో అయినా పూర్తిగా ఆపేయాలని అధికారులు మొత్తుకున్నా ఉన్న నీటినే ఒడిసిపట్టి సాగుచేస్తున్నారు. అవనిగడ్డ మండలంలో 661 హెక్టార్లు, నాగాయలంక 206, కోడూరు మండలంలో 1109 హెక్టార్లు ఇప్పటికే సాగయ్యింది.

సెప్టెంబరు నెలాఖరు వరకు పట్టిసీమ నీరు

గోదావరి నుంచి వస్తున్న ప్రవాహాన్ని బట్టి సెప్టెంబరు నెలాఖరు వరకు పట్టిసీమ ద్వారా నీరు విడుదల చేసే అవకాశం ఉన్నట్లు నీటిపారుదలశాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. ఇతర జలాశయాల నుంచి ఈ ఏడాది ఇప్పటి వరకు ప్రకాశం బ్యారేజీకి నీరు వచ్చిన దాఖలాలు లేవు. గతేడాది నీరు ఎక్కువై సముద్రంలోకి వదిలేయగా ఈ ఏడాది మురుగు కాలువల్లో కూడా చుక్కనీరు లేని పరిస్థితి. ఇప్పటికే సాగు చేసిన పంట కోత దశకు చేరాలంటే కనీసం ఇంకా రెండు నెలలు పంటలకు నీరు అందించాల్సి ఉంది.

బందరు: అరిశేపల్లి పరిధి ఎండిపోయిన పొలం

ఎండిపోయిన పొలాలను వదిలేస్తున్న రైతులు

పెడన మండలం నడుపూరు, కొంకేపూడి, చేవెంద్ర, గూడూరు మండలం ఆర్వేపల్లి, కంకటావ తదితర గ్రామాలతో పాటు బందరు మండలం అరిశేపల్లి, సుల్తానగరం, హుస్సేన్‌పాలెం, చిట్టిపాలెం, గుడ్లవల్లేరు మండలం రెడ్డిపాలెం, వడ్లమన్నాడు.. ఇలా అనేక ప్రాంతాల్లో వందల ఎకరాలు ఇప్పటికే ఎండిపోగా చాలా వరకు పొలాలు వదిలేశారు. పలుచోట్ల ఇప్పటికీ బీడుగానే ఉండిపోయాయి.

కాలువ	విడుదల చేస్తున్న నీరు (క్యూసెక్కులు)
బందరు	905
రైవస్	2,005
కేఈబీ	906
ఏలూరు	1,302

2025	ఆగస్టుకు సాగైన వరి విస్తీర్ణం:	1,45,401 హెక్టార్లు
2026	,, సాగైన వరి విస్తీర్ణం:	1,32,769 హెక్టార్లు
2025	,, నాటికి సముద్రంలోకి వదిలిన నీరు :	655 టీఎంసీలు
2025	,, సాగు, తాగునీటి అవసరాలకు వినియోగించిన నీరు:	62 టీఎంసీలు
2026	,, వరకు పట్టిసీమ ద్వారా విడుదల చేసిన నీరు:	32టీఎంసీలు

ఆక్రమణల జోరు.. అడ్డుకునేదెవరు..

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే

కృష్ణా జిల్లాలో మెట్ట ప్రాంతం ఉన్న ఏకైక నియోజకవర్గమైన గన్నవరంలో ప్రభుత్వ భూముల ఆక్రమణలు కొనసాగుతూనే ఉన్నాయి. చెరువులు, వాగులు, రహదారులతోపాటు శ్మశాన వాటికలు సైతం యథేచ్ఛగా కబ్జాకు గురవుతున్నాయి. బాపులపాడు మండలం బొమ్ములూరులో ఇటీవల ఈ తరహా ఆక్రమణలు పెరిగాయి. రికార్డుల్లో ప్రభుత్వ భూముల విస్తీర్ణాలు ఘనంగా కనపడుతుండగా, క్షేత్రస్థాయిలో ప్రైవేటు వ్యక్తుల ఆధీనంలో ఉండడం గమనార్హం.

శ్మశాన వాటికలో వరి సాగుకు దమ్ము చేశారిలా..

పెదగండి చెరువుగట్టు, దీనికి అనుసంధానంగా ఉన్న వాగుని ఆక్రమించి కొందరు శాశ్వత నిర్మాణాలు చేపట్టారు. ఫిర్యాదులు వెళ్లినా ఎవరూ పట్టించుకోలేదు. దాదాపు వాగు కనుమరుగయ్యే పరిస్థితి నెలకొంది.
● జాతీయ రహదారిని ఆనుకుని దశాబ్దం కిందట ఓ ప్రైవేటు స్థిరాస్తి సంస్థ లేఔట్ వేసిన క్రమంలో గ్రామపంచాయతీకు 1.30 ఎకరాల భూమిని కామన్ అవసరాల నిమిత్తం అప్పగించారు. ఈ స్థలంలోనూ ఆక్రమణలు చోటుచేసుకున్నాయి. ● కొయ్యూరు వెళ్లే రహదారిని ఆనుకుని ఏడెకరాలకు పైగా శ్మశాన వాటిక ఉంది. ఇందులో కొంతభాగాన్ని కొందరు సాగు భూమిగా మార్చేసి, వారం క్రితం నాట్లు వేసేందుకు సన్నాహాలు చేశారు.

సగం కూడా మిగల్లేదు: రెవెన్యూ రికార్డుల ప్రకారం గ్రామ పంచాయతీ పరిధిలో 363 ఎకరాల ప్రభుత్వ భూములున్నాయి. క్షేత్రస్థాయిలో ప్రస్తుతం వీటిలో సగం కూడా కనిపించని పరిస్థితి నెలకొంది. చినగండి, పెదగండి, ఊర చెరువుల్లో విచ్చలవిడిగా మట్టి తవ్వకాలు జరగడంతోపాటు, భారీగా ఆక్రమణలు చోటుచేసుకున్నాయి. నీటిపారుదల, పంచాయతీ రాజ్, రెవెన్యూ శాఖల అధికారులు ప్రేక్షక పాత్రకే పరిమితమవ్వడం ఆక్రమణదారులకు ఊతంగా మారింది.

డిమాండ్ ఉండడంతో..

బొమ్ములూరు గ్రామం మొత్తం చెన్నై-కోల్‌కతా జాతీయ రహదారిని ఆనుకుని ఉంది. టోల్ ప్లాజా ఏర్పాటుతో వ్యాపార కేంద్రంగా మారింది. ప్రధానంగా ఇక్కడ పెద్ద సంఖ్యలో హోటళ్లు నెలకొల్పారు. ఈ క్రమంలోనే భూములకు మంచి డిమాండ్ ఏర్పడింది. శాశ్వత కట్టడాలు నిర్మించే వారు పక్కనే ఉన్న ప్రభుత్వ భూముల్ని కలిపేసుకుంటున్నారు. మరికొందరు దర్జాగా ఆక్రమించుకుని లీజులకు ఇస్తూ సొమ్ము చేసుకుంటున్నారు.

సమగ్ర సర్వే అవసరం: బొమ్ములూరులో ఆక్రమణలపై స్థానికులు పలుమార్లు ఫిర్యాదులు చేసినా, అధికారులు తాత్కాలిక చర్యలతో సరిపెడుతున్నారు. రాజకీయ ఒత్తిళ్లతో శాశ్వత చర్యలు తీసుకోవడం లేదు. చెరువుల్ని, విలువైన ప్రభుత్వ భూముల్ని పరిరక్షించాలంటే అధికారులు వెంటనే సమగ్ర సర్వే నిర్వహించి, ఆక్రమణలు తొలగించేలా కార్యాచరణ చేపట్టాలి.

మీ ప్రయాణం ఆలస్యం అవ్వదిక..

● డబుల్ లైన్ నిర్మాణంతో రైలు మార్గం సుగమం
● డివిజన్‌కు పెరగనున్న ఆదాయం

విజయవాడ, గుడివాడ బ్రాంచి లైన్

విజయవాడ(రైల్వేస్టేషన్), న్యూస్‌టుడే

విజయవాడ నుంచి గుడివాడ మార్గంలోని బ్రాంచి లైన్‌లో ప్రయాణించాలంటే అష్టకష్టాలూ పడాల్సి వచ్చేది. రైలు ఎప్పుడు వెళ్తుందో ఏ సమయానికి గమ్యస్థానం చేరుకుంటామో తెలియని పరిస్థితి నెలకొనేది. సింగిల్ లైన్ కావడంతో ఎదురుగా మరో రైలు వస్తుంటే ఎక్కడపడితే అక్కడ నిలిపేసేవారు. సమయానికి విజయవాడ చేరుకున్నా రాత్రివేళల్లో ఔటర్లలో రైళ్లు నిలిపేసేవారు. ఎంఈఎంయూ రైళ్లలో మరుగుదొడ్లు కూడా లేకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడేవారు.

సమయానికి గమ్యస్థానం..

విజయవాడ నుంచి గుడివాడ, మచిలీపట్నం, నర్సాపురం తదితర ప్రాంతాలకు వెళ్లే వారి అవస్థలు వర్ణనాతీతం. విజయవాడ నుంచి ఉద్యోగులు, వ్యాపారులు, విద్యార్థులు రోజూ పెద్ద సంఖ్యలో రాకపోకలు సాగించే వారు. విజయవాడ నుంచి గుడివాడకు ఎక్స్‌ప్రెస్ రైళ్లు గంటన్నర, పాసింజరు రైళ్లు గమ్యస్థానం చేరుకోవడానికి దాదాపు మూడు గంటలకుపైగా సమయం పట్టేది. అయితే తాజాగా ఈ పరిస్థితి పూర్తిగా మారింది. ఇప్పటి వరకు సింగిల్ లైన్ ఉండగా ఎట్టకేలకు రూ. కోట్లు వెచ్చించి నిర్మించిన డబుల్ లైన్ పూర్తి స్థాయిలో అందుబాటులోకి వచ్చింది. దీంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు. ప్రస్తుతం బ్రాంచి లైన్‌లో సాఫీగా ప్రయాణం సాగిస్తున్నారు. ప్రస్తుతం ఎంఈఎంయూ రైళ్లు గంట వ్యవధిలో, ఎక్స్‌ప్రెస్ రైళ్లు 45 నిముషాల నుంచి గంట సమయంలోనే గమ్యస్థానం చేరుకుంటున్నాయి. మార్గం మధ్యలో ఎక్కువగా నిలపడం లేదు.

కోచింగ్ టెర్మినళ్ల ద్వారా అదనపు ఆదాయం..

డబుల్ లైన్ పూర్తి స్థాయిలో అందుబాటులోకి రావడంతో బ్రాంచి లైన్ పరిధిలోని ప్రధాన రైల్వే స్టేషన్లలో అదనంగా కోచింగ్ టెర్మినళ్లు ఏర్పాటు చేయనున్నారు. వీటి ద్వారా సరకు రవాణాకు అదనపు రైళ్లను నడిపి ఆదాయాన్ని పెంపొందించేందుకు రైల్వే శాఖ ప్రణాళికలు రూపొందిస్తోంది. ఇందు కోసం ఇప్పటికే రూ. కోట్లు ఖర్చు చేశారు. బ్రాంచి లైన్‌లో గుడివాడ, మచిలీపట్నం, నరసాపురం, భీమవరం, నిడదవోలు రైల్వే స్టేషన్లను పెంచనున్నారు. డివిజన్ ఆదాయం మరింతే పెరిగే అవకాశం ఉంది.

గంటలోపే చేరుకుంటున్నాం

గతంలో గుడివాడ వెళ్లాలంటే మూడు గంటలకుపైగా సమయం పట్టేది. ఎప్పుడు చేరుకుంటామో తెలిసేది కాదు. ఎక్కడ పడితే అక్కడ రైళ్లు నిలిపేవారు. గంటల కొద్దీ ఆపడంతో ఆందోళన చేసిన రోజులూ ఉన్నాయి. ఇప్పుడు సమయానికే చేరుకుంటున్నాం. - **వెంకటేశ్వర రావు, ఉద్యోగి, విజయవాడ**

ఎలివేటెడ్ క్యూ కాంప్లెక్సు పనులు వేగవంతం చేయాలి

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: దుర్గగుడి ఎలివేటెడ్ క్యూ కాంప్లెక్సు పనులను వేగవంతం చేయాలని దేవాదాయ శాఖ కార్యదర్శి కన్నబాబు అన్నారు. దేవాదాయ శాఖ కమిషనర్ రామచంద్రమోహన్, దుర్గగుడి ఈవో శీనా నాయక్, ఇంజినీరింగ్ అధికారులతో కలిసి ఆయన దుర్గగుడి అభివృద్ధి పనులను సోమవారం పరిశీలించారు. స్థల సేకరణపై కూడా ఆరా తీశారు. క్యూ కాంప్లెక్సును మహామండపం ఎన్నో ఫ్లోరులో కలపాలి అన్నవిషయంపై చెన్నై కన్సల్‌టెంట్స్ తమ సందేహాలను ఇంజినీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. దీనిపై పూర్తి స్థాయి నివేదిక ఇవ్వాలని కన్సల్‌టెంట్స్‌కు సూచించారు. భక్తుల రాకపోకలకు ఆటంకం లేకుండా అభివృద్ధి పనులు దసరా నాటికి పూర్తి చేయాలన్నారు.

చల్లపల్లిలో సింగిల్‌యూజ్ ప్లాస్టిక్ నిషేధం

విద్యార్థులు, ప్రజల మానవహారం

ప్రతిజ్ఞ చేస్తున్న కలెక్టర్ డి.కె.బాలాజీ, డీపీవో ధనలక్ష్మి, డాక్టర్ డి.ఆర్.కె.ప్రసాద్ తదితరులు

చల్లపల్లి, న్యూస్‌టుడే: పర్యావరణ పరిరక్షణకోసం సింగిల్‌యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని చల్లపల్లిలో సెప్టెంబరు 1వ తేదీ నుంచి నిషేధిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డి.కె. బాలాజీ చెప్పారు. ఈమేరకు సోమవారం భారీ ర్యాలీ నిర్వహించి స్థానికులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సింగిల్‌యూజ్ ప్లాస్టిక్‌ను చల్లపల్లిలో నిషేధిస్తున్నట్లు మూడు వారాల నుంచి మైకు ప్రచారం చేయించామని చెప్పారు. ప్లాస్టిక్ వాడకం వలన ఎన్నో అనర్థాలున్నాయన్నారు. డ్రెయినేజీలు పూడుకుపోయి మురుగు పారుదలకాక దోమలు పెరుగుతున్నాయన్నారు. ప్రతిఇంటి నుంచీ చేతిసంచిని తీసుకెళ్లే అలవాటు చేసుకోవాలని సూచించారు. టీ దుకాణాల్లో గాజు గ్లాసులనే ఉపయోగించాలని, హోటల్స్‌లో అల్పాహారం ప్లేట్లలో అరటి ఆకునే వాడాలన్నారు. దుకాణాల్లో వినియోగదారులకు క్యారీబ్యాగ్‌లను ఇవ్వడం మానివేయాలన్నారు. కార్యక్రమంలో డీపీవో డి.ధనలక్ష్మి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ బి.నిఖిల, స్వచ్ఛ చల్లపల్లి సారథి డాక్టర్ డి.ఆర్.కె.ప్రసాద్, డీఎల్‌పీవో ఎండీ.రజావుల్లా, డీఎస్పీ అభిషేక్, ఎంపీడీవో ఆనంద కుమారి, పంచాయతీ కార్యదర్శి మాధవేంద్రరావు, నేతలు బోలెం నాగమణి, పైడిపాముల కృష్ణకుమారి, స్వప్న, తోట కనకదుర్గ, వరక్త సంఘం ప్రతినిధులు వరదా హరిగోపాల్, తదితరులు పాల్గొన్నారు.

జూదం మత్తు.. జీవితం చిత్తు..

వివిధ రకాల పేర్లతో జూదాలు
చేతులు మారుతున్న నోట్ల కట్టలు

కంకిపాడు, పెనమలూరు, న్యూస్‌టుడే

జూదం అనగానే పేకాట, కోడిపందేలు గుర్తుకొస్తాయి. కానీ వీటికి భిన్నంగా అంతే స్థాయిలో బొమ్మాబొరుసు, చిత్తులాట, కారు నంబర్ల గుర్తింపు, గోడుంబిళ్ల వంటి జూదంలో నిత్యం నోట్ల కట్టలు చేతులు మారుతున్నాయి. వీటిలో పాల్గొనేవారి మధ్య తరచూ వివాదాలు శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్నాయి.

●● పెనమలూరు మండలం గోసాల శివారు వైకుంఠపురంలో నాలుగు చోట్ల బొమ్మాబొరుసు చిత్తులాటలు పెద్ద ఎత్తున జరుగుతున్నాయి. పునాదిపాడులో కారు నంబర్ల గుర్తింపు జూదం నిత్యకృత్యమైంది. గోడుంబిళ్ల కంకిపాడులోని ఖాళీ స్థలాలు, వెంచర్లలో సాగుతోంది.

ఆదివారం.. పండగ రోజుల్లో..: ఆదివారం, పండగ రోజుల్లో వైకుంఠపురం ద్విచక్రవాహనాలతో నిండుతోంది. పరిసర మండలాలకు చెందిన యువకులు, మైనర్లు దాదాపు రెండు వందల మంది పోగవుతుంటారు. ఒక్కో పందెం రూ.500 నుంచి రూ.10వేల వరకు ఉంటోంది. ఒక రోజులో రూ.2లక్షల మేర నగదు చేతులు మారుతోందని సమాచారం. బొమ్మాబొరుసులో రెండు నాణేలను ఎగురవేసి పందెం కాస్తుంటారు. చిత్తులాటలో పరిమాణం పెద్దదిగా ఉండే పాత రూపాయి బిళ్లలను వాడుతున్నారు. వారం పాటు కష్టపడిన కూలి, వేతనాన్ని పందెంలో పోగొట్టుకుంటున్నారు. జూదరుల్లో కొందరు మద్యం మత్తులో కొట్లాటకు దిగిన సందర్భాలు అనేకం ఉన్నట్లు స్థానికులు చెబుతున్నారు. గోడుంబిళ్లలోనే ఒక్కో పందెం రూ.ఐదు వేల వరకు ఉంటోంది.

కారు నంబర్లపైనా జూదం..: పునాదిపాడు పరిధిలో కంకిపాడు-కేసరపల్లి రహదారిపై నిత్యం 'కారు నంబర్ల'పై జూదం మూడు చోట్ల జరుగుతోంది. రోజుకు రూ.25-30 వేల వరకు చేతులు మారుతున్నట్లు అంచనా. తరచూ రాకపోకలు సాగించే ఆర్టీసీ, విద్యా సంస్థల బస్‌లు, టిప్పర్లు, లారీల నంబర్లపై కాకుండా కార్లను ప్రాతిపదికగా జూదం నిర్వహిస్తుంటారు. 'కంకిపాడు వైపు నుంచి ఈ సారి వచ్చే కారుకు చెందిన నంబరులో ఫలానా అంకెలుంటాయని (రెండు అంకెలను ఎంచుకోవాలి) ఒకరు చెబుతారు. ఉండవని 'ప్రత్యర్థి' పందెం కాస్తారు. ఒక్కో బృందంలో పది మంది వరకు రహదారి పక్కనే సొమ్ముతో నిలబడడం నిత్యం కనిపిస్తోంది.

పరిశీలించి చర్యలు తీసుకుంటాం..

జూద శిబిరాలు, కోడి పందేల నిర్వహణ వ్యవస్థీకృత నేరంగా పరిగణించి దాడులు నిర్వహించవచ్చు. పైన పేర్కొన్న జూదక్రీడల్లో పాల్గొనేవారిని హెచ్చరించడం మినహా కేసులు పెట్టే అవకాశం లేదు. అయితే శాంతి భద్రతలకు విఘాతం కలిగించే స్థాయిలో ఉంటే చట్టపరంగా చర్యలు తీసుకుంటాం. - **పోలీసులు**

టికెట్ రిజర్వ్ చేసుకుంటే ఇంటి వద్దకే బస్సు

విజయవాడ బస్టేషన్, న్యూస్‌టుడే

ఏపీఎస్ఆర్టీసీ టికెట్ రిజర్వేషన్ చేసుకుంటే ప్రయాణికుల ఇంటి వద్దకే బస్సును పంపించే వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నట్లు ఎన్టీఆర్ జిల్లా ప్రజారవాణాధికారిణి వి. నీలిమ సోమవారం ఓ ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సదుపాయం విజయవాడ నగర ప్రయాణికులకు మాత్రమే అందుబాటులో ఉంటుందన్నారు. ప్రస్తుతానికి విజయవాడ- హైదరాబాద్ మార్గంలో ప్రయోగం చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రయాణికులు కనీసం ఆరుగురు అంతకన్నా ఎక్కువ మంది ఉన్నా అంతర్జాలం, ఆర్టీసీ కౌంటర్ల ద్వారా టికెట్ రిజర్వ్ చేసుకున్నవారికి, చేసుకోదలచిన వారికి ఈ అవకాశం కల్పించామన్నారు. ఈ సదుపాయం కావాలనుకున్న ప్రయాణికులు వారు ఎక్కాల్సిన ప్రదేశం నుంచి బస్టాండ్‌కు ఎంత దూరం ఉంటుందో అంత టికెట్ రుసుము చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఈ సదుపాయం వినియోగించుకోవాలంటే ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల మధ్య ప్రయాణికులు ఎక్కవలసిన బస్సు సమయానికి కనీసం నాలుగు గంటల ముందు 73828 25450, 99592 25450 చరవాణి నంబర్లలో సంప్రదించాలన్నారు.

హైకోర్టు బస్సు రూటు మార్పు

విజయవాడ పీఎన్‌బీఎస్ నుంచి ఏపీ హైకోర్టుకు ఉదయం 9.10 ని.లకు బయలుదేరు బస్సు సీడ్ యాక్సిస్ రోడ్ మీదుగా సీఆర్‌డీఏ మీదుగా ఏపీ హైకోర్టుకు వెళ్లే విధంగా మార్పు చేశామని, ఉదయం 9.25 ని॥లకు ఉండవల్లి సెంటర్ నుంచి వయా పెనుమాక, మందడం మీదుగా ఏపీ హైకోర్టుకు వెళ్లే విధంగా అదనపు ట్రిప్‌ను సోమవారం నుంచి ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

ఆదుకుంటున్న పట్టిసీమ

33.66 టీఎంసీల సాగునీరు వినియోగం

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఈ ఖరీఫ్ సీజనులో (2026-27) కృష్ణా డెల్టాలో ఇప్పటి వరకు మొత్తం 33.66 టీఎంసీల సాగునీటిని వినియోగించారు. ప్రకాశం బ్యారేజీ నుంచి కృష్ణా తూర్పు ప్రధాన కాలువకు 24, కృష్ణా పశ్చిమ ప్రధాన కాలువకు 9.66 టీఎంసీల నీటిని సాగు అవసరాలకు మళ్లించారు. కృష్ణా నది పరివాహక ప్రాంతంలో పరిస్థితులు ఆశాజనకంగా లేవు. ఆ క్రమంలో పట్టిసీమ ఎత్తిపోతల పథకం కృష్ణా డెల్టా రైతులను ఆదుకుంటోంది. 2015 సంవత్సరం నుంచి ఇప్పటివరకు 475.06 టీఎంసీల గోదావరి జలాలు పట్టిసీమ ద్వారా కృష్ణా డెల్టాకు వచ్చాయి.

కాలువలకు నీటి విడుదల తగ్గింపు

కృష్ణా డెల్టాలోని పంట కాలువలకు సోమవారం నీటి విడుదల తగ్గించారు. నగరంలోని ప్రకాశం బ్యారేజీ నుంచి మొత్తం 7,725 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. కృష్ణా తూర్పు ప్రధాన కాలువకు 4,219, కృష్ణా పశ్చిమ ప్రధాన కాలువకు 3,506 క్యూసెక్కులను ఇస్తున్నారు. కృష్ణా తూర్పు ప్రధాన కాలువ నుంచి రైవస్ కాలువకు 1,609, ఏలూరు కాలువకు 1,204, కేఈబీ కాలువకు 702, బందరు కాలువకు 704 క్యూసెక్కుల చొప్పున విడుదల చేశారు. సాయంత్రం 6 గంటలకు బ్యారేజీ వద్ద పూర్తి స్థాయిలో 12 అడుగుల నీటి మట్టం ఉంది.

MARUTI SUZUKI ARENA
ADARSHA
WANTED
Requirement: Cashiers - 5
Accessories Fitters - 5, EDP - 5
Qualification: Degree B.Com., MS-Office & Tally with 1 yr. Experience
Work Location: Gudavalli, Vijayawada. Contact: 9133307716
Interview & Venue
ADARSHA AUTOMOTIVES PRIVATE LIMITED
Door No. 15-58/1, Beside Andhra Hospital, Gollapudi Village, VIJAYAWADA RURAL Mandal, NTR District, Pincode-521225
Note: You can come directly for Interview with your Resume

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడులో ప్రకటనల ద్వారా తెలియజేయండి

ప్రకటనల కొరకు సంప్రదించండి: 98496 97616

(c) eenadu

జిల్లా వార్షిక రుణప్రణాళిక రూ.24,675 కోట్లు

వ్యవసాయం, పంట రుణాలకు ప్రాధాన్యం

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ బాలాజీ, వేదికపై అధికారులు

కలెక్టరేట్(మచిలీపట్నం), న్యూస్‌టుడే: జిల్లాలో 2026-27 ఆర్థిక సంవత్సరానికి రూ. 24,675 కోట్లతో వార్షిక రుణ ప్రణాళిక రూపొందించినట్లు కలెక్టర్ డీకే బాలాజీ తెలియచేశారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ అధ్యక్షతన జిల్లా సంప్రదింపుల కమిటీ సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రాధాన్య రంగాలైన వ్యవసాయం, పంట రుణాలు, ఎంఎస్ఎంఈలకు వార్షిక ప్రణాళికలో ప్రాధాన్యం ఇచ్చినట్లు వివరించారు. వ్యవసాయ రంగానికి రూ.12,719 కోట్లు, పంట రుణాలకు రూ.6,785 కోట్లు కేటాయించారన్నారు. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధికి రూ.4,250 కోట్ల రుణ లక్ష్యాన్ని నిర్దేశించినట్లు చెప్పారు. రైతులు, చిన్న వ్యాపారస్తులు, వివిధ వర్గాల ఆర్థిక ఎదుగుదలకు ఈ రుణ ప్రణాళిక ఎంతగానో దోహదపడుతుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు. ఇండియన్ బ్యాంక్ జోనల్ మేనేజర్ ప్రదీప్‌కుమార్, ఆర్‌బీఐ సీజీఎం ఎంఎంవో, నాబార్డ్ డీడీఎం అనిల్ కాంత్, లీడ్‌బ్యాంక్ మేనేజర్ రవీంద్రరెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. వార్షిక రుణ ప్రణాళిక పుస్తకాన్ని విడుదల చేశారు.

పారిశ్రామికాభివృద్ధికి ఊతమివ్వాలి

జిల్లాలో పారిశ్రామికాభివృద్ధికి మరింత ఊతమిచ్చేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను సూచించారు. కలెక్టరేట్‌లో నిర్వహించిన జిల్లా పారిశ్రామిక ఎగుమతి, ప్రోత్సాహక కమిటీ సమావేశంలో ఆయన పలు సూచనలు చేశారు. ప్రాజెక్టుల పురోగతి, సింగిల్‌డెస్క్ పోర్టల్ ద్వారా అనుమతుల మంజూరు, పెండింగ్ దరఖాస్తులు తదితర అంశాలను సమీక్షించారు. ఏపీ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, ఏపీఐఐసీ, భూగర్భ జలాలు, ఫ్యాక్టరీస్ తదితర శాఖల పరిధిలో ఉన్న దరఖాస్తులను నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలన్నారు. పెట్టుబడి, వడ్డీ రాయితీల నిమిత్తం 5 దరఖాస్తులకు రూ.1.36 కోట్ల ప్రోత్సాహకాలు మంజూరు చేశారు. ఏపీ సస్టైనబుల్ ఎలక్ట్రిక్ మొబిలిటీ పాలసీ ద్వారా ఎలక్ట్రిక్ వాహనాల కొనుగోలు ప్రోత్సాహక క్లెయిమ్‌ల నిమిత్తం రూ.64,166 విడుదల చేశారు. శిక్షణ కలెక్టర్ నవీన అగర్వాల్, పరిశ్రమల శాఖ జీఎం వెంకటేశ్వర్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

అన్ని కళాశాలల్లో రెడ్‌క్రాస్ యూనిట్లు

రాష్ట్ర గవర్నర్ సూచనల మేరకు జిల్లాలోని అన్ని ఇంజినీరింగ్, డిగ్రీ కళాశాలల్లో యూత్ రెడ్‌క్రాస్ యూనిట్లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. కలెక్టరేట్ నుంచి సోమవారం కళాశాల యాజమాన్యాలు, ప్రిన్సిపల్స్‌తో వీసీ నిర్వహించి పలు సూచనలు చేశారు.

ఎలక్ట్రిక్ వాహనాలకు ప్రోత్సాహకాలు

ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం అందిస్తున్న కొనుగోలు ప్రోత్సాహకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ బాలాజీ కోరారు. రూ.లక్ష లోపు విలువైన ద్విచక్ర వాహనాలకు, రూ.2 లక్షల్లోపు మూడు చక్రాల వాహనాలు, రూ.8 లక్షల్లోపు ట్రాక్టర్ల కొనుగోలుకు షోరూం ధరపై 10 శాతం ప్రోత్సాహకం దక్కే అవకాశం ఉందన్నారు. ఇతర వివరాల కోసం 73825 60676 నంబరును సంప్రదించవచ్చన్నారు.

బీసీలకు న్యాయం చేయకపోతే ధర్నా చేస్తాం

ప్రభుత్వ భూములు ఆక్రమించిన వారిపై కేసు నమోదుకు డిమాండ్

సొసైటీ సభ్యులతో కలిసి విలేకరులతో మాట్లాడుతున్న శ్రీనివాసరావు

ఐలూరు (తోట్లవల్లూరు), న్యూస్‌టుడే: ప్రభుత్వ భూములు ఆక్రమించి సాగు చేస్తున్న పట్టా భూమి రైతులపై వెంటనే కేసు నమోదు చేయాలని రాష్ట్ర బీసీ జనసేన సాధన పోరాట సమితి అధ్యక్షుడు లుక్కా వెంకట శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని కోరారు. ఐలూరు శివారు ములకలపల్లిలోని ధన లక్ష్మీ ఫీల్డ్ లేబర్ కో-ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షుడు తమ్మన సాంబశివరావు, సభ్యులతో కలిసి సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 1974లో 9.94 ఎకరాలు, 2005లో 15 ఎకరాలు ప్రభుత్వ భూమిని సాగు చేసుకోమని బీసీలకు ఇచ్చారని తెలిపారు. ఈ భూమి అప్పటి నుంచి 22 కుటుంబాలు సాగు చేసుకుని జీవిస్తున్నారని తెలిపారు. కాలక్రమేణా కొంతమంది బడా రైతులు దొంగ పత్రాలు సృష్టించి ముదిరాజులు సాగు చేసుకుంటున్న ప్రభుత్వ భూమిని ఆక్రమించుకోవడం అన్యాయమని పేర్కొన్నారు. ఏడేళ్ల నుంచి జిల్లా అధికారులు, రెవెన్యూ కార్యాలయాల చుట్టూ న్యాయం చేయమని తిరుగుతున్నా పట్టించుకోవడం లేదన్నారు. [illegible] వంతం తీసుకుని [illegible] వేధించడం దుర్మార్గమని పేర్కొన్నారు. ఆ సొసైటీ లిమిటెడ్‌కు చెందిన ప్రభుత్వ భూములను సర్వే చేసి వెంటనే బీసీలకు అప్పగించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు స్పందించి బీసీలకు న్యాయం చేయకపోతే ముదిరాజుల రాష్ట్ర సంఘ సభ్యులను తీసుకువచ్చి ధర్నా చేస్తామని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బీసీలకు సంక్షేమ పథకాలు అందిస్తూ లబ్ధి చేకూర్చుతోందన్నారు. అధికారుల వైఫల్యం కారణంగానే బీసీలకు అన్యాయం జరుగుతోందన్నారు. ములకలపల్లి సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

పసితనం.. ప్రతిభ ఘనం

9 ఏళ్ల ప్రాయంలోనే గ్లోబల్ పురస్కారానికి ఎంపిక

విజయవాడ సిటీ, న్యూస్‌టుడే: 9 ఏళ్ల వయసులో చిన్నారులు ఏం చేస్తారు.. కార్టూన్లు చూస్తూ.. ఆడుకుంటూ.. అమ్మ చుట్టూ తిరుగుతుంటారు. విజయవాడకు చెందిన [illegible] నాగసాయి అనే బాలిక మాత్రం పసితనంలోనే ప్రతిభ చాటుతోంది. నృత్యం, మోడలింగ్ రంగాల్లో బహుముఖ ప్రజ్ఞ కనబరుస్తోంది. అనతి కాలంలో ప్రదర్శించిన విశేష నైపుణ్యాలను గుర్తిస్తూ తాజాగా గ్లోబల్ ఇన్స్పిరేషన్ పురస్కారం వరించింది. సెప్టెంబర్ 9న మలేషియాలోని కౌలాలంపూర్‌లో అవార్డు ప్రదానం చేయనున్నారు. పాన్ ఇండియా సోషియో కల్చరల్ అసోసియేషన్, మలేషియాలోని తెలుగు ఎక్స్‌పేట్స్ అసోసియేషన్ సంయుక్తంగా గ్లోబల్ ఇన్స్పిరేషన్-2026 అవార్డుల కార్యక్రమం నిర్వహిస్తున్నారు. అందులో ఆర్ట్స్, కల్చరల్ విభాగంలో నాగసాయి ఎంపికయ్యారు.

ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం: ఈ చిన్నారి కానూరులో ఓ ప్రైవేటు పాఠశాలలో నాలుగో తరగతి చదువుతోంది. తల్లిదండ్రులు నాగరాజు, భవానీ [illegible] వారి ప్రోత్సాహంతో చిన్నారి కూచిపూడి నృత్యంలో, మోడలింగ్‌లో ప్రతిభ చూపిస్తోంది. గతేడాది ఫ్యాషన్ వీక్ పోటీల్లో జూనియర్ మోడల్ ఆఫ్ ది ఇయర్-2025 అవార్డు సాధించింది. ఈ విజయంతో ఇండియా బుక్ ఆఫ్ రికార్డుల్లోనూ చోటు దక్కింది.. ఇప్పటికే ప్రైడ్ ఆఫ్ సదరన్ ఇండియా, స్టేట్ ఐకాన్ వంటి అనేక అవార్డులు, రికార్డులు సొంతం చేసుకుంది.

అవార్డులతో నాగసాయి

ఓటర్ల జాబితా ఆమోదానికి గ్రామసభలు

మోపిదేవి, న్యూస్‌టుడే: బీసీ, ఎస్సీ, ఎస్టీ ఓటర్ల జాబితా ఆమోదం కోసం జిల్లాలో సెప్టెంబర్ 3 నుంచి ప్రత్యేక గ్రామసభలు నిర్వహించనున్నారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటికే ఆయా పంచాయతీలలోని మూడు కులాలకు సంబంధించిన ఓటర్ల జాబితాలను ప్రదర్శనగా ఉంచారు. దీనిపై అభ్యంతరాల స్వీకరణ, విచారణ సెప్టెంబర్ 2 వరకు ఉంది. పంచాయతీ ఎన్నికలకు ప్రభుత్వం సిద్ధమవుతున్న తరుణంలో ఈ ప్రక్రియ కూడా వేగవంతం చేసే దిశగా గ్రామసభల ఆమోదం ద్వారా కొలిక్కి తీసుకురానుంది. జిల్లాలో 497 పంచాయతీలున్నాయి. అందులో మహిళలదే అగ్రస్థానం. 7,96,522 అతివల ఓట్లు కాగా, పురుషులు 7,46,671 మంది ఉన్నారు. సర్‌కు ముందు పరిస్థితి ఇది.

అధికారుల అలసత్వంపై రైతుల నిరసన

గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే: ధాన్యం కొనుగోలు కేంద్రం ద్వారా విక్రయించిన ధాన్యం నగదును సిబ్బంది పక్కదారి పట్టించి నెలలు గడుస్తున్నా తిరిగి ఇప్పించడంలో అధికారుల అలసత్వంపై రైతులు గన్నవరం మండలం సూరంపల్లిలో సోమవారం ఆందోళన చేపట్టారు. స్థానిక పంచాయతీ కార్యాలయం ఎదుట నిరసన దీక్ష నిర్వహించారు. రైతుసేవా కేంద్రంలో విధులు నిర్వహించే టెక్నికల్ అసిస్టెంట్ మధుబాబు, వీఏవో దిలీప్‌కుమార్‌లు ఉద్దేశ పూర్వకంగా సుమారు 11 మంది రైతులకు సంబంధించిన రూ.6.80 లక్షల నగదును పక్కదారి పట్టించారని రైతులు వాపోయారు. దీనిపై రెవెన్యూ, వ్యవసాయశాఖ, పోలీసులకు ఫిర్యాదులు చేసి నెలలు గడుస్తున్నా నిందితులపై ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. సమస్య పరిష్కారానికి సత్వరమే చర్యలు చేపట్టాలని లేనిపక్షంలో ఆందోళన ఉద్ధృతం చేస్తామని కౌలు రైతు సంఘ జిల్లా అధ్యక్షుడు లక్ష్మణస్వామి తెలిపారు. కలెక్టర్‌కు సైతం సమస్యపై అధికారులు తప్పుడు నివేదికలు సమర్పించారని మండిపడ్డారు. కార్యక్రమంలో బాధిత, స్థానిక రైతులు, వివిధ ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లో తమ డిమాండ్లు తెలుపుతున్న జేఏసీ నాయకులు, ఉద్యోగులు

ఉద్యోగుల సమస్యలు తక్షణం పరిష్కరించాలి

కలెక్టరేట్(మచిలీపట్నం), న్యూస్‌టుడే: ఉద్యోగుల న్యాయబద్ధమైన అన్ని డిమాండ్లను తక్షణం పరిష్కరించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఉద్యోగ జేఏసీ నాయకులు కోరారు. ఉద్యమ కార్యాచరణలో భాగంగా సోమవారం సంఘ ప్రతినిధులు కలెక్టర్ డీకే బాలాజీని కలిసి తమ డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జేఏసీ రాష్ట్ర కోశాధికారి టి.నాగేశ్వరరావు, తదితరులు మాట్లాడుతూ తమ సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చిన ప్రభుత్వ స్పందన కోసం రెండున్నర సంవత్సరాలుగా ఎదురుచూస్తున్నా ఎటువంటి భరోసా కల్పించకపోవడం దురదృష్టకరమన్నారు. చర్చల ద్వారా సమస్యలు పరిష్కరించుకోవాలనుకున్నా పాలకుల నుంచి తగు స్పందన లేకపోవడం దారుణమన్నారు. బకాయిలున్న ఐదు డీఏలను వెంటనే ఇవ్వాలని, పీఆర్సీ కమిషన్ ఏర్పాటుతో పాటు సరెండర్ లీవ్‌లు ఇవ్వాలన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని సాకుగా చూపిస్తూ కాలయాపన చేయడం సరి కాదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించకపోతే దశల వారీ ఉద్యమాన్ని ఉద్ధృతం చేయక తప్పదన్నారు. ఉద్యోగ సంఘ నాయకులు శ్యామ్‌నాథ్‌గౌడ్, పాల్ తదితరులతో పాటు పలువురు ఉద్యోగులు పాల్గొన్నారు.

సదాశివంను సత్కరిస్తున్న తెదేపా నాయకులు

కూటమి ప్రభుత్వంలోనే బీసీలకు న్యాయం

అవనిగడ్డ, న్యూస్‌టుడే: మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి బీసీలను దగాచేశారని రాష్ట్ర నాయీబ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్ రుద్రకోటి సదాశివం చెప్పారు. అవనిగడ్డ నియోజకవర్గ తెదేపా కార్యాలయంలో ఆయన సోమవారం విలేకరులతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వంలో బీసీలకు న్యాయం జరుగుతోందన్నారు. దివంగత ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికలలో 20 శాతం రిజర్వేషన్లు కల్పించారన్నారు. 1995లో చంద్రబాబు దాన్ని 34 శాతానికి పెంచారన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి గెలిచిన తర్వాత రిజర్వేషన్లను 24 శాతానికి తగ్గించి బీసీలను మోసం చేశారని విమర్శించారు. రాష్ట్రంలో అన్ని దేవాలయాల పాలక మండళ్లలో నాయీబ్రాహ్మణులకు చోటు కల్పించడం, సెలూన్ షాపులకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ కల్పించిన ఘనత కూటమి ప్రభుత్వానిదే అన్నారు. ఈసందర్భంగా సదాశివంను విక్కుర్తి రాంబాబు ఘనంగా సత్కరించారు. తెదేపా నాయకులు యాసం చిట్టిబాబు, మాచవరపు ఆదినారాయణ, విక్కుర్తి రామకృష్ణ, సురవరకపు నాగరాజు, దాలిపర్తి ప్రసాద్, ఆకునూరు సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలకు సంతృప్తికర పరిష్కారం చూపాలి

కలెక్టరేట్(మచిలీపట్నం), న్యూస్‌టుడే: ప్రజల సమస్యలకు సంతృప్తికర పరిష్కారం చూపేలా అధికారులు బాధ్యత వహించాలని కలెక్టర్ డీకే బాలాజీ స్పష్టం చేశారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో సమావేశమైన ఆయన.. ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు పదేపదే కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితులు కల్పించవద్దని సూచించారు. ప్రతి అర్జీని నిశితంగా పరిశీలించి నిర్దేశిత గడువులోపు పరిష్కరించాలన్నారు. చట్టప్రకారం అన్ని హక్కులు ఉండి సాగు చేసుకుంటున్న తన భూమిలోకి గ్రామానికి చెందిన వారు అక్రమంగా ప్రవేశించి చెరువు తవ్వే ప్రయత్నం చేస్తున్నారని, అదేమని అడిగితే దౌర్జన్యానికి పాల్పడి అంతుతేలుస్తామంటూ బెదిరిస్తున్నారని, విచారించి తగు రక్షణ కల్పించాలని బందరు మండలం చినకరగ్రహారానికి చెందిన జన్ను నాగ మహాలక్ష్మమయ్య ఫిర్యాదు చేశారు. పుట్టుకతోనే దివ్యాంగురాలైన గన్నవరానికి చెందిన తబిత కుటుంబ పోషణ కష్టంగా ఉందని గన్నవరం రైతుబజారులో దుకాణం కేటాయించి జీవనోపాధి కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

HCG The Specialist in Cancer Care

సిటీ క్యాన్సర్ సెంటర్

చలసాని వెంటక కృష్ణయ్య వీధి, సూర్యారావుపేట, విజయవాడ-2

ఫోన్: 0866-2436661, 2432180, 9885260759

ఈవినింగ్ క్లినిక్స్

ప్రతి రోజు 5 to 7 PM అపాయింట్‌మెంట్ కొరకు

డా॥ ఎం. గోపిచంద్ M.S., M.Ch., DNB., Surgical Oncologist

డా. కె. లక్ష్మీప్రియదర్శిని MD., DM., Medical Oncologist

డా.. వి.ఎస్.ఎన్. రావు DCP., DMRT., MD (RT)., Radiation Oncologist

నవ్యాంధ్రప్రదేశ్‌లో అత్యంత అనుభవజ్ఞులైన అతిపెద్ద క్యాన్సర్ వైద్య బృందం గల హాస్పిటల్

గన్నవరం ఉపకారాగారం తనిఖీ

మాట్లాడుతున్న జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి వరలక్ష్మి

గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే: గన్నవరం ఉప కారాగారాన్ని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సామాల వరలక్ష్మి సోమవారం తనిఖీ చేశారు. రిమాండ్ ఖైదీలకు న్యాయ సేవలు, ఇతర సమస్యలు, జైలులో వసతుల గురించి వరలక్ష్మి అడిగి తెలుసుకున్నారు. ఖైదీలతో మాట్లాడుతూ.. మంచి ప్రవర్తన కలిగి ఉండాలంటూ పలు సూచనలు, సలహాలు చేశారు. అనంతరం రికార్డులు తనిఖీ చేశారు. స్టోర్ రూమ్, వంట గదిని పరిశీలించారు. కార్యక్రమంలో జైలర్ సూపరింటెండెంట్ రాంబాబు, కోర్టు సిబ్బంది, న్యాయవాదులు ఆర్.విమల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సెల్ టవర్ బ్యాటరీల దొంగతనం

తోట్లవల్లూరు, న్యూస్‌టుడే : సెల్‌టవర్ వద్ద బ్యాటరీలు దొంగిలించిన సంఘటన చాగంటిపాడు వద్ద చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చాగంటిపాడు గ్రామ పరిధిలోని కరకట్ట వెంబడి ఉన్న ఎయిర్‌టెల్ టవర్ వద్ద సోమవారం తెల్లవారు జామున గుర్తు తెలియని వ్యక్తులు రూమ్ తాళం పగులకొట్టారు. అందులో ఉన్న రూ. 1,20,000 విలువైన బ్యాటరీలు ఎత్తుకుపోయారు. తాళం పగులకొట్టిన తర్వాత టవర్ మేనేజర్‌కు సమాచారం రావడంతో వెంటనే సిబ్బందిని ఆ ప్రాంతానికి పంపించారు. అప్పటికే బ్యాటరీలను కారులో వేసుకుని దొంగిలించుకు పోతున్నారు. కారును సిబ్బంది వెంబడించగా వారు వేగంగా విజయవాడ వైపునకు పారిపోయారని తెలిపారు. కారు నంబరు పోలీసులకు తెలియజేసినట్లు సమాచారం. మేనేజర్ శ్రీనివాసరావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని ఎస్సై కిషోర్ తెలిపారు.

సేవలు ప్రశంసనీయం

ఉద్యోగ విరమణ చేసిన వారితో ఎస్పీ విద్యాసాగర్‌నాయుడు, ఇతర అధికారులు

మచిలీపట్నం క్రైం, న్యూస్‌టుడే: జిల్లా పోలీస్ శాఖలో వివిధ స్థాయిల్లో పని చేస్తూ ఉద్యోగ విరమణ చేసిన వారికి సోమవారం ఘన వీడ్కోలు పలికారు. ఉద్యోగ విరమణ చేసిన డీటీసీ డీఎస్పీ జి.శ్రీనివాసరావు, గుడివాడ సీసీఎస్ ఎస్సై ఎం.హనుమంతరావు, పెనమలూరు ట్రాఫిక్ స్టేషన్ మహిళా ఎస్సై టి.వెంకటరమణలను సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ విద్యాసాగర్‌నాయుడు, ఇతర అధికారులు సత్కరించారు. ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖలో ఎన్నో సంవత్సరాలుగా విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ చేస్తున్న వారి సేవలు ప్రశంసనీయమన్నారు. వారికి ఏ అవసరం వచ్చినా పోలీస్ శాఖ అండగా ఉంటుందని భరోసా కల్పించారు.

ఫిర్యాదుల స్వీకరణ : ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా సోమవారం జిల్లాలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వారి నుంచి ఎస్పీ విద్యాసాగర్‌నాయుడు ఫిర్యాదులు స్వీకరించారు. వృద్ధ దంపతులైన తమను ఇద్దరు కన్నబిడ్డలు తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని పమిడిముక్కలకు చెందిన నర్సయ్య, అవసరార్థం తీసుకున్న అప్పును వడ్డీతో సహా చెల్లించినా అబద్ధపు సాక్ష్యాలతో ఇబ్బంది పెడుతున్న వారి నుంచి రక్షణ కల్పించాలని చల్లపల్లికి చెందిన ప్రమీల, వివాహమై రెండేళ్లవుతున్నా పిల్లలు పుట్టలేదన్న కారణంతో వేధిస్తున్న అత్తింటివారు భర్తకు మరో వివాహం చేయాలని చూస్తున్నారని ఘంటసాలకు చెందిన పద్మ ఫిర్యాదులు అందజేశారు. వివిధ వ్యక్తిగత సమస్యలపై వచ్చిన 53 ఫిర్యాదులను పరిశీలించిన ఎస్పీ.. వాటిని చట్టపరిధిలో విచారించి బాధితులకు సత్వర న్యాయం చేయాలని పోలీస్ అధికారులను ఆదేశించారు.

అధికారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయండి

పమిడిముక్కల, న్యూస్‌టుడే: లోకాయుక్త ఉత్తర్వులను లెక్కచేయని పమిడిముక్కల మండల రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆర్టీఐ కార్యకర్త జంపాన శ్రీనివాస్ గౌడ్ కోరారు. రెవెన్యూ అధికారులు పత్తేలంకలోని 32.69 ఎకరాల మసీదు మాన్యం భూములు మాయం చేస్తున్నారన్నారు. ఇందుకోసం లక్షలాది రూపాయలు చేతులు మారాయంటూ యునైటెడ్ ఫోరం ఫర్ ఆర్టీఐ కార్యకర్త బేతపూడి జోగేశ్వరరావు కూడా ఆరోపిస్తూ సోమవారం మచిలీపట్నంలో కలెక్టర్ బాలాజీకి వినతిపత్రం అందించారు. లోకాయుక్త ఉత్తర్వులతోపాటు ఏపీ రాష్ట్ర వక్ఫ్‌బోర్డ్ ఉత్తర్వులు కూడా ఉన్నా పత్తేలంకలోని మసీదు మాన్యానికి చెందిన సర్వే నంబర్లు 21, 22, 26 సర్వేల్లో 32.69 ఎకరాల వ్యవసాయభూమిని 48 మంది రైతుల పేర్లతో ఎల్.పి.నంబర్లు, ఖాతా నంబర్లు కేటాయించారన్నారు. వారికి పట్టాదారుల పాస్‌పుస్తకాలను కూడా ఉద్దేశపూర్వకంగా లక్షలాది రూపాయల అవినీతికి పాల్పడి మంజూరు చేసిన పమిడిముక్కల మండల తహసీల్దార్, గ్రామ వీఆర్వో, సర్వేయర్లు, రీసర్వే ప్రత్యేక అధికారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయటానికి జేసీ నవీన్‌ను విచారణ అధికారిగా నియమించాలని కోరుతూ వినతిపత్రం అందించినట్లుగా తెలిపారు. ఆక్రమణదారుల్లో ఒక మాజీ సర్పంచి కుమారుడు కూడా ఉన్నట్లుగా ఆరోపించారు.

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -120 రిటైల్ ధర 147 చికెన్ విత్ స్కిన్ - 228 చికెన్ స్కిన్‌లెస్ - 257.

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 130, 139, 150 చికెన్ విత్ స్కిన్ - 250 చికెన్ స్కిన్‌లెస్ - 260.

ఇసుక అక్రమ ట్రాక్టర్ల పట్టివేత

మైనింగ్ అధికారులు పట్టుకున్న ఇసుక ట్రాక్టర్లు

తోట్లవల్లూరు, న్యూస్‌టుడే : చాగంటిపాడులో కృష్ణా నది నుంచి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న నాలుగు ట్రాక్టర్లను మైనింగ్ అధికారులు సోమవారం పట్టుకున్నారు. అక్టోబరు 15 వరకు కృష్ణానదిలో ఎటువంటి ఇసుక తవ్వకాలు జరపకూడదని నిబంధనలు ఉన్నా స్థానిక యంత్రాంగం పట్టించుకోకపోవడంతో.. మైనింగ్ అధికారులు ఆకస్మికంగా దాడి చేసి ట్రాక్టర్లను పట్టుకుని తహసీల్దార్ కార్యాలయానికి తరలించారు. మండలంలోని కరకట్ట వెంబడి అన్ని గ్రామాల్లోని ఇసుక క్వారీల నుంచి పగలు, రాత్రుళ్లు విచ్చలవిడిగా అక్రమ ఇసుక రవాణా చేస్తున్నా.. శాండ్ కమిటీ ఉండి కూడా ఏమాత్రం పట్టించుకోవడం లేదని గ్రామస్థులు పలు విమర్శలు గుప్పిస్తున్నారు.

యువకుడి దుర్మరణం

మరో ఇద్దరికి గాయాలు

అంకమ్మచెట్టు(రేపల్లె అర్బన్), న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతిచెందగా ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. పోలీసుల కథనం ప్రకారం.. రేపల్లెకు చెందిన మండే పార్వతి రేపల్లె మండలం మోళ్లగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హెల్త్ సూపర్‌వైజర్‌గా పని చేస్తున్నారు. సోమవారం విధుల్లో పాల్గొనేందుకు భర్త నాగయ్య మోటారు సైకిల్‌పై పెనుమూడి వైపు వెళ్తున్నారు. అదే సమయంలో కృష్ణా జిల్లా అవనిగడ్డ నివాసి సాయిచరణ్(22) పల్సర్ బైక్‌పై రేపల్లె వచ్చి తిరిగి వెళ్తున్నాడు. అంకమ్మచెట్టు నుంచి పెనుమూడి వెళ్లే మార్గంలో టపాసుల గోదాం ఎదుట మలుపు తిరిగేక్రమంలో ప్రైవేటు ట్రావెల్స్ బస్సును ఓవర్‌టేక్ చేస్తుండగా ఎదురుగా వస్తున్న కారును ఢీకొని, దంపతుల మోటారు సైకిల్‌కు తగిలింది. దీంతో సాయిచరణ్, నాగయ్య, పార్వతి కిందపడి తీవ్రంగా గాయపడ్డారు. ఇది గమనించిన బాటసారులు 108 సాయంతో క్షతగాత్రులను పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ కొద్దిసేపటికే సాయిచరణ్ మృతిచెందాడని వైద్యులు తెలిపారు. దంపతులకు ప్రథమ చికిత్స చేసి మెరుగైన వైద్యం కోసం గుంటూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ అశోక్‌కుమార్ తెలిపారు.

ప్రకటన

తెలంగాణా రాష్ట్రం, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, రామకృష్ణాపురం, శ్రీకాలనీ నేరేడ్మెట్, క్రాస్ రోడ్, శ్రీసాయినిధి ఎన్‌క్లేవ్ కాపురస్తులు అయిన గంటా కృష్ణకుమారి, W/o. (లేటు) నార్ల తాతారావు మరియు వారి కుమారుడు నార్ల విక్రమ్‌రాజు మరియు డిటో జిల్లా నిజాంపేట మారుతి ఎలైట్, బ్లాక్ నెం. C-201 కాపురస్తులైన నార్ల వేణు, S/o. (లేటు) నార్ల తాతారావు గార్ల సంజాయిషీతో తెలియజేయడమైనది.

నా క్లయింట్లు రెండు, మూడు వారలు సదరు నార్ల తాతారావు గారికి కుమారులు మరియు 1వ వారు భార్య అయి ఉన్నారు. సదరు నార్ల తాతారావు, S/o. (లేటు) గోపాలకృష్ణయ్య గారు వారి జీవిత కాలములో విజయవాడ గాయత్రినగర్ వాస్తవ్యులు L. పూర్ణ భాస్కరరావు గారి కుమారుడు రమేష్ గారి నుండి దిగువ షెడ్యూలాస్తిని ది.18-09-2006వ తేదీన స్వాధీన విక్రయ అగ్రిమెంట్ కమ్ జనరల్ పవర్ ఆఫ్ అటార్ని దస్తావేజును వ్రాయించుకొని పటమట సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసులో దస్తావేజు [illegible]

నామాల కోటేశ్వరరావు, న్యాయవాది, 32-10-10/4డి, [illegible]

లారీ డ్రైవర్‌ను హత్య చేసిన క్లీనర్

కానూరు ఆటోనగర్‌లో ఘటన

పెనమలూరు, న్యూస్‌టుడే: క్లీనర్ చేతిలో లారీ డ్రైవర్ దారుణ హత్యకు గురైన ఘటన కానూరు ఆటోనగర్‌లో ఆదివారం అర్ధరాత్రి జరిగింది. పెనమలూరు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పశ్చిమబెంగాల్‌కు చెందిన ఆనంద్ సర్కార్(52) లారీ డ్రైవర్ కాగా.. అదే రాష్ట్రానికి చెందిన సంజయ్ హల్దార్ క్లీనర్. వీరిద్దరూ భీమవరానికి చెందిన కె.మదన్‌మోహన్ అనే వ్యక్తికి చెందిన లారీలో పని చేస్తుంటారు. ఈ లారీ ప్రమాదానికి గురవడంతో మరమ్మతుల కోసం డ్రైవర్ ఆనంద్ సర్కార్ ఆగస్టు 5వ తేదీన కానూరు ఆటోనగర్‌లోని మావూరి వెంకటరాములుకు చెందిన షెడ్డుకు తీసుకువచ్చారు. లారీకి మరమ్మతులు జరుగుతుండగా అదే నెల 19న క్లీనర్ సంజయ్ హల్దార్ షెడ్డుకు వచ్చాడు. అప్పటి నుంచి వీరిద్దరూ అదే షెడ్డులో బస చేస్తున్నారు. ఆదివారం అర్ధరాత్రి సమయంలో వీరి మధ్య వివాదం రేగింది. ఈ విషయాన్ని అదే సమయంలో అక్కడే ఉన్న మరో లారీ డ్రైవర్ దారావతు రవి అనే వ్యక్తి షెడ్డు యజమాని వెంకటరాములుకు తెలిపాడు. ఆయన వెంటనే షెడ్డుకు రాగా. . అప్పటికే తీవ్ర ఆగ్రహంతో ఉన్న క్లీనర్ సంజయ్ హల్దార్ ఇనుపరాడ్ పట్టుకుని కిందపడిపోయి ఉన్న ఆనంద్‌సర్కార్ ముఖంపై విపరీతంగా కొడుతున్నారు. దీంతో షెడ్డు యజమాని పెద్దగా కేకలు పెట్టడంతో సంజయ్ హల్దార్ పరారయ్యాడు. తీవ్రగాయాలపాలైన సంజయ్‌సర్కార్‌ను ఆసుపత్రికి తరలించడానికి ప్రయత్నించగా అప్పటికే మృతి చెందినట్లు వెంకటరాములు గుర్తించారు. వెంటనే పెనమలూరు పోలీసులకు సమాచారం అందించారు. షెడ్డు యజమాని వెంకటరాములు సోమవారం ఉదయం పెనమలూరు పోలీసులకు ఫిర్యాదు చేయగా క్లీనర్ సంజయ్ హల్దార్‌పై హత్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పరారీలో ఉన్న క్లీనర్ కోసం గాలిస్తున్నట్లు సీఐ వెంకటనారాయణ తెలిపారు.

91.9FM Vijayawada 91.9 Mee FM

ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు

సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమం	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - ఉ. 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact 8008003297

EENADU eClassifieds

BUSINESS SERVICES

బంగారం కొనబడును. బ్యాంకులలో ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీబంగారం విడిపించి ఈరోజు మార్కెట్‌ధరకు కొనబడును. స్పాట్ క్యాష్ ✆ 81422 92071

బంగారం కొనబడును: బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం విడిపించి అధిక ధరకు కొనబడును (స్పాట్ క్యాష్). ✆ 73311 65666

HEALTH & CARE

మద్యపానం మానేయడంఎలా? బరువుపెరుగుటకు, జాయింట్‌పెయిన్స్‌కు విజయవాడ: శ్రీశరణలాడ్జి, పాత బస్టాండ్ ఎదురుగా, బందర్‌రోడ్. ప్రతీ నెల 2,16 తేదీల్లో మందులు.

REAL ESTATE

LAND FOR SALE

INDUSTRIAL LAND FOR SALE
Industrial Plot N/A Converted, Ac. 2.80 Cents, Near NTPC Plant Parawada, Anakapalli District.
CONTACT: 7386776877

PLOT FOR SALE

కంకిపాడుజోన్ ఆకునూరులో ORRకి 500 మీటర్లలో హరివిల్లువారి వెంచర్‌లో 165 గజాల CRDA ప్లాట్ తూర్పుతో సేల్. గజం13 వేలు. ✆ 93466 36488

JOBS

Wanted Maths, P.S & Social Teachers for H.C English Fluency is Essential. Vamsi High School, Undavalli Centre. ✆ 98481 66010, 98481 88610.

విజయవాడలోని ప్రముఖ విద్యా సంస్థలో పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. సంప్ర: 91825 13039

మ్యారేజి సంస్థలో పనిచేయుటకు కంప్యూటర్ నాలెడ్జ్ గల ఇన్‌చార్జ్ (F) జీ: 20K రిసెప్షనిస్ట్ (F) జీ: 15K ఏదైనా డిగ్రీ VJA-7 ✆ 87905 99799

WANTED
శ్రీప్రద లూబ్స్ & పెట్రో కెమికల్స్
AP+TG తెలుగు రాష్ట్రాలకు ఇండస్ట్రియల్ మరియు కమర్షియల్ ప్రొడక్ట్స్ ముఖ్యంగా MTO, Toluene, Hexane మార్కెటింగ్ కోసం B2B సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
అనుభవం: 2 TO 8 సం॥లు B2B ఇండస్ట్రియల్ సేల్స్‌లో పై ప్రొడక్ట్స్ మార్కెటింగ్‌లో అనుభవం / కస్టమర్ పరిచయాలు ఉన్నవారికి ప్రాధాన్యత.
జీతం: 30,000 to 50,000+ ఇన్‌సెంటివ్స్+TA, DA.
దరఖాస్తుకు పూర్తి బయోడేటా మరియు మిగిలిన వివరాలు పంపించగలరు. vishpt.edu@gmail.com
ఇంటర్వ్యూ Dates: 3-9-26, 4-9-26
టైం: 9 AM to 5 PM
Venue : సన్నిధి హోటల్ NRP రోడ్డు, గాంధీనగర్, విజయవాడ.
79812 56333
99890 77477

కోటక్ మహీంద్ర బ్యాంక్ నందు పనిచేయుటకు Rtd., VRS, Teachers మరియు Home Makers కావలెను. అర్హత : SSC to P.G. ✆ 77803 53463

WANTED LADY HINDI Home Tutor Gurunanak Colony, VJA ✆ 90522 77777

నాన్‌బ్యాంకింగ్ ఫైనాన్స్ టెక్నికల్ ఆపరేషన్స్ లో అనుభవంగల M/F 8మంది కావలెను. 2 సం॥ అనుభవం ఉండాలి. రాజమండ్రిలో నూతనంగా ప్రారంభించిన NBFC నాన్‌బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీ హెడ్ ఆఫీస్ రాజమండ్రినందు మాత్రమే పనిచేయుటకు కావలెను. అయోధ్య బిజినెస్ ఫైనాన్స్ Pvt. Ltd., ✆ 91002 33999, 98662 48160.

విజయవాడలోని హాస్పిటల్ నందు పనిచేయుటకు కంప్యూటర్ ఆపరేటర్లు, నర్సింగ్ (ANM/ GNM/ B.Sc Nursing) సిబ్బంది మహిళలు కావలెను. వసతి సౌకర్యం కలదు. (సి.వి/ రెజ్యూమె టు వాట్సప్) ✆ 70363 40277

విజయవాడ 1టౌన్ తారాపేటలోని PVC షాపులో పనిచేయుటకు 30 సం॥లలోపు హెల్పర్స్ (పురుషులు) కావలెను. Contact: ✆ 98481 90646

ప్రముఖ రైస్ షాపులో పనిచేయుటకు గుమస్తాలు (Male) కావలెను. Qualification: Inter, Degree. జీతం: 20,000/-. సంప్ర: 94941 19188.

ఆకర్షణీమైన జీతం & ఇన్సెంటివ్ పద్ధతిపై ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థలో పనిచేయుటకు కావలెను
★ జనరల్ మేనేజర్స్ (మార్కెటింగ్) - F Qua: MBA + 2 yrs Relevant Experience
★ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ (M/F)
ఇంటర్వ్యూ : ఆది, సోమ, మంగళ 3 PM to 6 PM
✆ 97345 62999
✆ 85238 08154

అమెజాన్‌లో డెలివరీ బాయ్స్ & గర్ల్స్ (పార్ట్ టైం 5-6 గం॥) సంపాదన 20K-30K, ఆఫీసు స్టాఫ్ (ఫుల్ టైం - 10 గం॥) లొకేషన్: గంగూరు, పెనమలూరు, పోరంకి, తాడిగడప, నిడమానూరు, కేశరపల్లె, గన్నవరం, కంకిపాడు. ✆ 79931 03133

లేడీ టెలీకాలర్స్, అర్హత ఏదైనా డిగ్రీ & బుక్‌వర్క్‌లో అనుభవం గల లేడీ DTP ఆపరేటర్స్ కావలెను. అనుభవమును బట్టి జీతం. విజయవాడ. 99631 31354

BOOK YOUR COLOUR CLASSIFIED ₹1200/- (5 Lines) PH: 98496 97616 ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

మచిలీపట్నం

•మచిలీపట్నం •పెడన

అభివృద్ధి.. సంక్షేమానికి పెద్దపీట

ప్రజాదర్బార్‌లో ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న మంత్రి రవీంద్ర

మచిలీపట్నం(కోనేరు సెంటరు), న్యూస్‌టుడే: బందరు నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు పెద్దపీట వేస్తున్నట్లు మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. పార్టీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో ఆయన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. మంత్రి కొల్లు మాట్లాడుతూ నగరంలో రహదారులను రూ.74 కోట్లు, అమృత్ పథకం ద్వారా రూ.75 కోట్లు, డ్రైనేజీలను రూ.13 కోట్లతో అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. నగరంలోని ప్రతి ప్రాంతానికి సీసీ రోడ్లు, తాగునీటి కుళాయిలు, విద్యుత్తు దీపాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ, సాస్కీ పథకాల నిధులతో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయన్నారు. తాళ్లపాలెం, బందరు కోట-పోలాటితిప్ప పాలెం పరిధిలో రెండు బ్రిడ్జిలు ఏర్పాటుచేయనున్నామన్నారు. ప్రజాదర్బార్‌కు ఇప్పటి వరకు 505 అర్జీలు వస్తే 413కు పరిష్కారం చూపామన్నారు. జగన్, వైకాపా నాయకులు ఎన్ని కుయుక్తులు పన్నినా స్థానిక సంస్థల ఎన్నికలను ప్రభుత్వం నిర్వహిస్తుందని, నియోజకవర్గంలోని నగరపాలక సంస్థతో పాటు అన్ని గ్రామాలు, మండలాల్లో కూటమి అఖండ విజయం సాధించేలా కార్యకర్తలు బాధ్యత తీసుకోవాలని కోరారు. పార్టీ నాయకులు గొర్రెపాటి గోపీచంద్, గోపు సత్యనారాయణ, కుంచె నాని, కోస్తా మురళీకృష్ణ, బచ్చుల అనిల్ పాల్గొన్నారు.

ధర వరలు

టమాట 29, వంగ 24, బెండ 14, పచ్చిమిర్చి 32, కాకర 28, క్యాబేజీ 24, క్యారెట్ 45, దొండ 28, బంగాళదుంప 24, ఉల్లిపాయలు 48 గోరుచిక్కుడు 24, దోస 16, సొర 10,08 అరటికాయ 7, 8, చిక్కుళ్లు 34 బీర 24,చామదుంప 34, మునగ 06/05, కంద 34, బీట్‌రూట్ 40, కీరదోస 50, బీన్స్ 94, క్యాప్సికం 50, అలసందలు 30, చిలకడదుంప 46, కొత్తిమీర 22, 11, పుదీనా 15/05(కిలో రూ॥ల్లో). (మంగళవారం ఉదయం 7 గంటల వరకు ఈ ధరల వర్తిస్తాయి.) – న్యూస్‌టుడే, మచిలీపట్నం(గొడుగుపేట)

సినిమాలు

రేవతి: విశ్వనాథ్ అండ్ సన్స్
సిరికృష్ణ: టాక్సిక్
సిరివెంకట్: ఇరుముడి

పవన్ పుట్టిన రోజు వేడుకలకు భారీ ఏర్పాట్లు

మాట్లాడుతున్న బండి రామకృష్ణ

మచిలీపట్నం(కోనేరుసెంటరు), న్యూస్‌టుడే: డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించాలని డీసీఎంఎస్ ఛైర్మన్, నియోజకవర్గ జనసేన ఇన్‌ఛార్జి బండి రామకృష్ణ పార్టీ శ్రేణులకు సూచించారు. పార్టీ కార్యాలయంలో సోమవారం ఈ వేడుకలకు సంబంధించి సన్నాహక సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సెప్టెంబరు 2న ఉదయం అందరూ పార్టీ కార్యాలయం నుంచి నగరంలో ర్యాలీ నిర్వహించి సువర్ణ కల్యాణ మండపానికి చేరుకోవాలన్నారు. అక్కడ పవన్ కల్యాణ్ సందేశం వినేందుకు వీలుగా బిగ్ స్క్రీన్ ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. అనంతరం పార్టీ సమావేశం నిర్వహించుకుని వివిధ సేవా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. సాయంత్రం మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో పవన్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహిస్తారన్నారు. పార్టీ నాయకులు గళ్లా తిమోతి, పినిశెట్టి వేణు, మణిబాబు పాల్గొన్నారు.

రాష్ట్రపతి, ప్రధాన మంత్రి చిత్రాలు ప్రదర్శించాలి

వినతిపత్రం అందిస్తున్న శ్రీనాథ్ తదితరులు

మచిలీపట్నం(గొడుగుపేట), న్యూస్‌టుడే: అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో రాష్ట్రపతి, ప్రధాన మంత్రి చిత్రాలను ప్రదర్శించేలా చర్యలు తీసుకోవాలని విశ్వహిందూపరిషత్ జిల్లా అధ్యక్షుడు బూరగడ్డ శ్రీనాథ్ కోరారు. సోమవారం పలువురు ప్రతినిధులతో కలిసి కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కారవేదికలో కలెక్టర్ డీకే బాలాజీని కలిసి వినతిపత్రం అందించారు. ప్రభుత్వ కార్యాలయాలు కేవలం పరిపాలన కార్యకలాపాలు జరిగే ప్రదేశాలు మాత్రమే కాకుండా భారత రాజ్యాంగం, ప్రజాస్వామ్య వ్యవస్థ, జాతీయ ఐక్యతకు ప్రతీకలుగా ఉండాలని అన్నారు. కార్యాలయాలకు వచ్చే ప్రజలు, విద్యార్థులు, ఉద్యోగులు, ఇతర సందర్శకుల్లో రాజ్యాంగ వ్యవస్థపై అవగాహన, గౌరవ భావం, జాతీయ చైతన్యం పెంపొందే విధంగా చిత్రాల ప్రదర్శన ఉండాలని కోరారు. ప్రతినిధులు కూనపరెడ్డి శ్రీనివాసరావు, ధూళిపాళ్ల శ్రీరామచంద్రమూర్తి జొన్నలగడ్డ సుబ్రహ్మణ్యం, హరికృష్ణ, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయంలో పీజీఆర్ఎస్

పెడన, న్యూస్‌టుడే : స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం ప్రజాసమస్యల పరిష్కార వేదిక(పీజీఆర్ఎస్)ను నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలతో కూడిన అర్జీలను అధికారులకు అందజేశారు. వాటిని ఆన్‌లైన్ చేయించి నిర్ణీత గడువులోగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఉరివి, నేలకొండపల్లి తదితర ప్రాంతాల్లో చెరువుల తవ్వకాలపై ఫిర్యాదులు అందాయి. డిప్యూటీ తహసీల్దార్ అనిల్ కుమార్, ఎంపీడీవో కటకం శివప్రసాద్, ఎంఈవో నక్కా సలోమి పాల్గొన్నారు.

నాట్య కళాపీఠంలో రాత పరీక్షలు ప్రారంభం

కూచిపూడి: శ్రీసిద్ధేంద్రయోగి కూచిపూడి నాట్యకళాపీఠంలో సోమవారం కూచిపూడి నాట్యంలో ఎంపీఏ 2వ సెమిస్టర్ థియరీ పరీక్షలు ప్రారంభమయ్యాయి సాత్వికాభినయం, యక్షగానం కోర్సుల ఒక రోజు సిద్ధాంతం, థియరీ పరీక్ష కూడా నిర్వహించారు. ఎంపీఏ పరీక్షకు 24 మందికి 23 మంది హాజరయ్యారు. 3వ తేదీ వరకూ పరీక్షలు జరుగుతాయి.

మాజీ కౌన్సిలర్ దీక్ష భగ్నం

పెడన, న్యూస్‌టుడే : వైకాపాకు చెందిన మున్సిపల్ మాజీ కౌన్సిలర్ పిచ్చుక సతీష్ సోమవారం చేపట్టిన నిరవధిక దీక్షను పోలీసులు భగ్నం చేశారు. తమ సోదరులు తనపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపిస్తూ పెడనలోని బీజీకే హైస్కూల్ ఎదురుగా ఉన్న తన నివాసంలో దీక్ష చేపట్టారు. సోదరులు సురేష్, జగదీష్‌లు తనను మానసికంగా వేధిస్తున్నారని ఆరోపించారు. ఆస్తి పంపకాల్లో అన్యాయం జరిగిందని, వ్యాపార కార్యకలాపాలు చేసుకోనివ్వకుండా అడ్డుకుంటున్నారన్నారు. ఈ సమాచారం అందుకున్న ఎస్సై సత్యనారాయణ ఆయనతో చర్చలు జరిపారు. అనంతరం పోలీసులు దీక్షను భగ్నం చేశారు.

ప్రారంభానికి సిద్ధం

ఉప్పలకలువగుంట ఆరోగ్య కేంద్ర భవనం

పెడన గ్రామీణం, న్యూస్‌టుడే : మండలంలో రెండు గ్రామీణ ఆరోగ్య కేంద్రాల నిర్మాణం పూర్తి అయి ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయి. కొంకేపూడి, కమలాపురం శివారు ఉప్పలకలువగుంట గ్రామంలో వీటిని నిర్మించారు. వీటితో పాటుగా ఉరివి, చెన్నూరు గ్రామాల్లో కేంద్రాల నిర్మాణం వేగంగా జరుగుతున్నాయి. 15వ ఆర్థిక సంఘ నిధులతో వీటి నిర్మాణం చేపట్టారు. మడక, నందమూరు గ్రామాల్లో అసంపూర్తిగా నిలిచిన రెండు ఆరోగ్య కేంద్రాలకు జాతీయ ఆరోగ్య సంస్థ ఒక్కొక్క కేంద్రానికి రూ.13 లక్షల చొప్పున నిధులు మంజూరు చేసింది. చివరి దశలో ఉన్న నాలుగు ఆరోగ్య కేంద్రాల నిర్మాణం మరో 15 రోజుల్లో పూర్తి అవుతాయని పీఆర్ ఏఈ వైవీ ధర్మయ్య తెలిపారు.

గడ్డి మందు తాగి యువకుడి ఆత్మహత్యాయత్నం

బంటుమిల్లి, న్యూస్‌టుడే : గడ్డి మందు తాగి ఓ యువకుడు ఆత్మహత్యాయత్నం చేసిన ఘటన సోమవారం మండల పరిధిలో జరిగింది. వివాహం చేస్తామని నమ్మించి కొందరు తన వద్ద డబ్బులు తీసుకున్నారని, నగదు తిరిగి ఇవ్వకుండా తనపైనే కేసులు పెడతామని బెదిరిస్తున్నారని, తన చావుకు వారే కారణమని తెలుపుతూ రాఘవ అనే వ్యక్తి సెల్ఫీ వీడియో తీసుకుంటూ గడ్డి మందు తాగాడు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు అతడిని చిన్న పాండ్రాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. తర్వాత అక్కడ నుంచి 108లో మచిలీపట్నం ఆసుపత్రికి తీసుకెళ్లారు. పలువురు తన కుమారుడిని మానసికంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని, వారిపై చర్యలు తీసుకోవాలని అతడి తల్లి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై ఎస్సై నాగరాజును సంప్రదించగా యువకుడు ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడని, అతని నుంచి వచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని తెలిపారు.

హుండీల ఆదాయం రూ.7.47 లక్షలు

అవనిగడ్డ, న్యూస్‌టుడే: స్థానిక గ్రామదేవత లంకమ్మ అమ్మవారి ఆలయంలో హుండీలను తెరిచి సోమవారం లెక్కించారు. ఏప్రిల్ 8వ తేదీ నుంచి సోమవారం వరకు రూ.7,47,151లు ఆదాయం లభించినట్లు ఆలయ ఈవో శ్రీనివాసరావు తెలిపారు. కమిటి సభ్యులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

కాళ్లరిగేలా తిరుగుతున్నాం.. కనికరించండి

ప్రజాసమస్యల పరిష్కార వేదికకు వినతుల వెల్లువ

మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే

భూ సంబంధిత సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకు ఏర్పాటు చేసిన రెవెన్యూ క్లినిక్‌లు, ప్రజాసమస్యల పరిష్కారవేదికకు అర్జీలు వెల్లువెత్తుతున్నాయి. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన క్లినిక్‌లకు వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు వినతులు అందించారు. ఎప్పటి నుంచో కార్యాలయాల చుట్టూ కాళ్లరిగేలా తిరుగుతున్నాం.. ఇప్పటికైనా కనికరించి సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని మొరపెట్టుకున్నారు.

అర్జీలు స్వీకరిస్తున్న అధికారులు

పది రోజులైనా నీరు ఇవ్వాలి

బంటుమిల్లి కాలువకు వంతులవారీ విధానంలో కనీసం పది రోజులైనా నీరు ఇవ్వాలి. లేదంటే బంటుమిల్లి, కృత్తివెన్ను మండలాల్లో సాగు చేసిన పంటలు చనిపోతాయి. చోరంపూడి కాలువపై డ్రాప్‌లు పాడైపోవడంతో తొలగించారు. అక్కడ కొత్తవి నిర్మించాలని ఏళ్లతరబడి అర్జీలు అందించినా ఇంతవరకు పట్టించుకున్న దాఖలాలు లేవు. ఈ సమస్యలపై కలెక్టర్‌ను కలిసి విన్నవించడం జరిగింది. **- జి.నాగేశ్వరరావు, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి**

రసాయనాలతో పంటకు నష్టం

మాకు గ్రామంలో ఉన్న పొలం పక్కనే ఓఎన్‌జీసీ వారు డ్రిల్లింగ్ చేశారు. వాటి నుంచి వస్తున్న రసాయనాలతో పంట పూర్తిగా పాడైపోతోంది. గత కొన్నేళ్లుగా పొలాన్ని సాగు చేయలేక తీవ్రంగా నష్టపోతున్నాం. ఓఎన్‌జీసీ అధికారులను కలిసినా స్పందించడం లేదు. ఉన్నతాధికారులు చొరవ తీసుకుని నష్టపరిహారం అందించేలా చర్యలు తీసుకోవాలి. **- జన్ను వీరఅర్జున, రామవరపుమోడి (బంటుమిల్లి)**

హద్దులు మార్చేశారు

గ్రామంలో మాకున్న భూమికి సంబంధించిన హద్దులు మార్చేశారు. రీసర్వేలో స్థానిక రెవెన్యూ, సర్వే ఉద్యోగులు వేరే వ్యక్తులకు అనుకూలంగా హద్దులు ఏర్పాటు చేశారు. దస్తావేజులో ఉన్న హద్దులు కాకుండా ఇష్టం వచ్చినట్లు రాళ్లు పాతితే ఎలా అని అడిగితే సిబ్బంది నీ ఇష్టం వచ్చింది చేసుకో అంటున్నారు. ఉన్నతాధికారులు చొరవతీసుకుని మా భూమికి సంబంధించి పత్రాలు పరిశీలించి అందులో ఉన్నమేరకు హద్దులు ఏర్పాటుచేసి న్యాయం చేయాలని కోరుతున్నాం. **- ఎం.శ్రీనివాసరావు, మెరకనపల్లి (మోపిదేవి)**

పట్టాదారు పాస్‌పుస్తకం ఇప్పించండి

గ్రామంలో 45 సెంట్ల భూమి పూర్వీకుల నుంచి సాగు చేసుకుని జీవనం సాగిస్తున్నాం. ఏళ్లతరబడి శిస్తు కూడా చెల్లిస్తున్నాం. అధికారులు సర్వే చేసి ఆ భూమికి పట్టాదారు పాస్‌పుస్తకం కోసం ఎప్పటి నుంచో తిరుగుతున్నా. మండల స్థాయి అధికారులకు అర్జీలు అందించాం. అయినా ఫలితం లేకపోయింది. **- కె.ఏసురత్నం ప్రజాపురం (కోడూరు)**

సర్వేకు ఇబ్బందులు

మాకు చెరుకుమిల్లిలో 5 ఎకరాల భూమి ఉంది. ఆ భూమి చెరువులుగా ఉండటం, అవి ఎక్కువ విస్తీర్ణంలో ఉండటంతో సర్వే చేయడానికి ఉద్యోగులు ముందుకు రావడం లేదు. భూమి సంయుక్త ఎల్‌పీఎంలో ఉండటంతో మేము రుణాలు తీసుకోవాలన్నా ఇబ్బందికరంగా మారింది. ఇదే విషయాన్ని ఆర్డీవోకు వివరించాం. ఆయన చెరువులో నీళ్లు తొలగించిన సమయంలో హద్దులు చూపిస్తే సర్వే చేయిస్తామంటున్నారు. ఈ సమస్య ఎప్పటికి పరిష్కారం అవుతుందో తెలియడం లేదు. **- కె.పెద్దిరాజు, చెరుకుమిల్లి (కృత్తివెన్ను)**

ఘనంగా గంగానమ్మ జాతర

సంగమూడి (కృత్తివెన్ను), న్యూస్‌టుడే : మండలంలోని సీతనపల్లి పంచాయతీ సంగమూడి గ్రామదేవత గంగానమ్మ జాతర సోమవారం వైభవంగా నిర్వహించారు. భక్తులంతా అమ్మవారికి నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

ప్రజారోగ్యం.. పారిశుద్ధ్యాన్ని నిర్లక్ష్యం చేయొద్దు

మల్టీప్లెక్స్‌లో తనిఖీలు నిర్వహిస్తున్న సుబ్రహ్మణ్యం

మచిలీపట్నం(కోనేరు సెంటరు): నగర పాలక సంస్థ పరిధిలో రద్దీగా ఉండే ప్రాంతాల్లో ప్రజారోగ్య సదుపాయాల కల్పనలో నిర్లక్ష్యాన్ని ఉపేక్షించేది లేదని నగర పాలక సంస్థ హెల్త్ ఆఫీసర్ అడపా సుబ్రహ్మణ్యం అన్నారు. నగరంలోని బస్టాండు, రైల్వేస్టేషన్లలో ఏర్పాటు చేసిన మదర్ ఫీడింగ్ గదులను సోమవారం సిబ్బందితో కలిసి ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. వాటిలో ఉన్న సదుపాయాలు, నిర్వహణ విధానం గురించి ఆరా తీశారు. తల్లులు, పిల్లలకు సౌకర్యవంతంగా ఉండేలా ఏర్పాట్లు చేయాలన్నారు. అనంతరం పీవీఆర్ మల్టీప్లెక్స్, డీమార్ట్ ప్రాంతాలను సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించారు. ఫుడ్‌స్టాల్స్‌లో పారిశుద్ధ్యాన్ని, ఫ్రీజర్లు, ఫుడ్ లైసెన్స్‌లు తదితర ధ్రువపత్రాలను తనిఖీ చేశారు. హెల్త్ ఆఫీసర్ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ నగరంలో ప్రజారోగ్యం, పారిశుద్ధ్యం, తల్లి, శిశు సంక్షేమానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు.

గణపతి ఉత్సవాలకు పందిరి పూజ

బంటుమిల్లి, న్యూస్‌టుడే : రాబోయే గణపతి ఉత్సవాలకు పందిరి ఏర్పాటుకు స్థానిక సంతబజారులో ఆర్యవైశ్య యువ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో క్రపూజ కార్యక్రమం సోమవారం జరిగింది. కొల్లా శ్రీకాంత్, సాత్విక్, పుష్పక్, వూర బలరాం తదితరులు పాల్గొన్నారు.

అద్దె భవనంలోకి బ్రహ్మపురం హాస్టల్

పెడన, న్యూస్‌టుడే : స్థానిక బ్రహ్మపురంలోని బీసీ బాలికల హాస్టల్ భవనం శిథిలావస్థకు చేరుకుంది. దీనికి మరమ్మతులు చేపట్టాలని దీర్ఘకాలంగా సంబంధిత శాఖ అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నా నిర్లక్ష్యం చేయడంతో హాస్టల్‌ను ఖాళీ చేశారు. దాదాపు రెండు దశాబ్దాల కిందట బ్రహ్మపురంలోని ప్రాథమిక పాఠశాల పక్కగా దీన్ని నిర్మించారు. అయితే తర్వాత నిర్వహణ లేక రోజురోజుకు పరిస్థితి ప్రమాదంగా మారింది. ఇందులో 20 మంది బాలికలు ఉన్నట్లు మేట్రిన్ మేరి శోభలత చెప్పారు. ఈ నేపథ్యంలో సమీపంలో అద్దె భవనాన్ని తీసుకుని అందులోకి హాస్టల్‌ను మార్చారు. ఇప్పటికైనా మరమ్మతులు చేపట్టి పునరుద్ధరించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. సొంత భవనం ఉండగా నిర్లక్ష్యం చేసి అద్దె భవనంలోకి హాస్టల్ మార్చడం ఏంటని ప్రశ్నిస్తున్నారు.

అధ్వానంగా మున్సిపల్ పార్కు

స్థానిక బ్రహ్మపురంలోని వివేకానంద మున్సిపల్ పార్కు దీర్ఘకాలంగా నిరాదరణకు గురైంది. దీని నిర్వహణను రెండు దశాబ్దాలుగా వదిలేయడంతో పార్కు స్థలం ఖాళీగా కనిపిస్తోంది. గతంలో ఇక్కడ ఒక గది ఉండి అందులో దినపత్రికలను అందుబాటులో ఉంచేవారు. అది కూలిపోవడంతో అప్పటి నుంచి పునరుద్ధరించలేదు. మున్సిపాలిటీ నిధులను వెచ్చించి పార్కును అభివృద్ధి చేయాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు. **- న్యూస్‌టుడే, పెడన**

అందంగా.. ఆకట్టుకునేలా..

చిత్రాలను తీర్చిదిద్దుతున్న విద్యార్థులు

మచిలీపట్నం(గొడుగుపేట), న్యూస్‌టుడే: నగరంలో కేంద్రీయ విద్యాలయంలో నూతన విద్యా విధానంలో భాగంగా విద్యార్థులు గోడలపై చిత్రాలు తీర్చిదిద్ది ఆకట్టుకున్నారు. ప్రిన్సిపల్ మహ్మద్ ఆసిఫ్ హుస్సేన్ సూచనల మేరకు చిత్రకళా ఉపాధ్యాయులు రెహాన్‌సైనీ నేతృత్వంలో 6 నుంచి 9 తరగతుల విద్యార్థులు పాల్గొని చిత్రాలు తీర్చిదిద్దారు. పంచతంత్ర కథల చిత్రాలను గోడలపై రంగులతో తీర్చిదిద్దడంతో ప్రత్యేకంగా కనిపిస్తున్నాయి. ఉపాధ్యాయులతో విద్యార్థులను అభినందించారు.

సేవలు ప్రశంసనీయం

లక్ష్మీపురం పల్లెపాలెంలో సూర్యప్రకాష్‌రావు దంపతులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే కాగిత

గూడూరు, న్యూస్‌టుడే : ప్రసాద్ సేవలు ప్రశంసనీయమని పలువురు పేర్కొన్నారు. మల్లవోలు వీఆర్వోగా పని చేస్తూ పదవీ విరమణ చేసిన చలమలశెట్టి శివశంకర నాగవర ప్రసాద్‌కు సోమవారం మండలంలోని పోలవరం గ్రామ కల్యాణ మండపంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ సంగా మధుసూదనరావు, జడ్పీటీసీ సభ్యుడు వేముల సురేష్, తెదేపా మండల అధ్యక్షుడు గోపి నాగబాబు, ప్రధాన కార్యదర్శి తోట వేణు, తహసీల్దారు రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. ప్రసాద్, లక్ష్మి దంపతులను సత్కరించారు.

బంటుమిల్లి, న్యూస్‌టుడే : బొర్రా వీర వెంకట గంగాధరరావు వీఆర్వోగా విధులు నిర్వహించి పదవీ విరమణ పొందిన సందర్భంగా స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. తహసీల్దార్ జోబాబు, డీటీ శివశంకర్, ఏఎస్‌వో శేషారావులు గంగాధరరావు దంపతులను సత్కరించారు.

లక్ష్మీపురం(కృత్తివెన్ను),న్యూస్‌టుడే : మండలంలోని లక్ష్మీపురం పల్లెపాలెం జడ్పీ ఉన్నత పాఠశాలలో పని చేస్తున్న కొప్పినీడి సూర్యప్రకాష్‌రావు పదవీ విరమణ కార్యక్రమంలో పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ పాల్గొని సూర్యప్రకాష్ దంపతులను సన్మానించారు. భీమవరం ఎమ్మెల్యే పులపర్తి అంజిబాబు, నరసాపురం మాజీ ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

బల్లిపర్రులో వెంకటరమణకు సత్కారం

పెడన, న్యూస్‌టుడే : బల్లిపర్రు జడ్పీ హైస్కూల్ హిందీ ఉపాధ్యాయినిగా పని చేస్తూ ఉద్యోగ విరమణ చేసిన చండిక వెంకట రమణకు ఎంఈవో నక్కా సలోమి, సహచర ఉపాధ్యాయులు ఘనంగా వీడ్కోలు పలికారు. పెడన రామలక్ష్మి వీవర్సు కాలనీ ప్రాథమిక పాఠశాల హెచ్ఎంగా పని చేస్తూ ఉద్యోగ విరమణ చేసిన ముక్కు కిశోర్ వీడ్కోలు కార్యక్రమం పాఠశాల ఆవరణలో నిర్వహించారు.

గంగాధరరావు వీడ్కోలు సభలో డిప్యూటీ కమిషనర్ శ్రీనివాసరావు

మచిలీపట్నం క్రైం, న్యూస్‌టుడే: ఎక్సైజ్ జిల్లా సూపరింటెండెంట్(ఈఎస్) గంగాధరరావు ఉద్యోగ విరమణను పురస్కరించుకుని సిబ్బంది సోమవారం ఆయనను సన్మానించారు. స్థానిక ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ టి.శ్రీనివాసరావు, జిల్లా అధికారి ఎస్.శ్రీనివాసరావు తదితరులు మాట్లాడుతూ శాఖలో ఎస్సై స్థాయి నుంచి సూపరింటెండెంట్ స్థాయి వరకూ దాదాపు 43 ఏళ్ల పాటు గంగాధరరావు విశేష సేవలు అందించారన్నారు.

* **ఈఎస్ ఇన్‌ఛార్జిగా భార్గవ్:** గంగాధరరావు స్థానంలో భార్గవ్‌ను నియమిస్తూ అధికారులు ఆదేశాలు జారీ చేశారు. డిప్యూటీ సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహిస్తున్న భార్గవ్‌కు ఈఎస్ ఇన్‌ఛార్జ్ బాధ్యతలు అప్పగించారు.

పెడనలో మ్యాపింగ్ కాని ఓటర్లు అధికం

బీఎల్వోలతో సమావేశమైన ఈఆర్వో

పెడన, న్యూస్‌టుడే : పెడనలో అత్యధికంగా 1300 మంది ఓటర్లు నో మ్యాపింగ్ కేటగిరీలో ఉన్నారని ఈఆర్వో ఎస్.పోతురాజు చెప్పారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో సోమవారం కమిషనర్ కొండయ్య, పట్టణంలోని 26 పోలింగ్ కేంద్రాల బీఎల్వోలతో ఆయన సమావేశమయ్యారు. జిల్లాలో 2002 ఓటర్ల జాబితాకు మ్యాపింగ్ కాని ఓటర్లు పెడనలోనే అధికంగా ఉన్నారని, సెప్టెంబరు 10వ తేదీ లోపుగా ఓటర్లను తిరిగి మ్యాపింగ్ చేయాలని ఆదేశించారు. ఈ కేటగిరీ ఓటర్లకు ఇప్పటికే రెండు సార్లు నోటీసులు జారీ చేశామని, వెంటనే గ్రామ సభలు నిర్వహించి తగిన ఆధారాలతో ఓటు హక్కును రెగ్యులర్ చేయాలన్నారు. ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ పీవీ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

4 నుంచి త్రైత సిద్ధాంతం ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలు

మచిలీపట్నం(గొడుగుపేట), న్యూస్‌టుడే: విజయవాడలో త్రైతసిద్ధాంతం వారి ఆధ్వర్యంలో నిర్వహించనున్న శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల కరపత్రాలను సోమవారం మచిలీపట్నంలోని జిల్లా గ్రంథాలయసంస్థ కార్యాలయంలో కార్యదర్శి వేములపల్లి రవికుమార్ ఆవిష్కరించారు. నిర్వాహకులు జె.శంకర్ మాట్లాడుతూ సెప్టెంబరు 4 నుంచి 9వ తేదీ వరకు విజయవాడ న్యూ రాజరాజేశ్వరిపేటలో వేడుకలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఉపగ్రంథాలయ అధికారి బీరం వెంకటరమణ, సీనియర్ అసిస్టెంట్ ఎల్.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికీ సంక్షేమ పథకాలు

కరపత్రం అందిస్తున్న సత్యనారాయణ తదితరులు

గోకవరం(మచిలీపట్నంరూరల్), న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను గడప గడపకూ చేర్చాల్సిన బాధ్యత పార్టీ శ్రేణులపై ఉందని జిల్లా తెదేపా ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ అన్నారు. 'ఇంటింటికీ తెలుగుదేశం' కార్యక్రమంలో భాగంగా సోమవారం గోకవరం, శిరివెళ్లపాలెం గ్రామాల్లో 12, 15 బూత్‌ల పరిధిలో గోపు ప్రచారం చేపట్టారు. ఆయన మాట్లాడుతూ రెండేళ్ల పాలనలో కూటమి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమం, అభివృద్ధిని వివరించారు. ప్రజల సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించాలని సూచించారు. ✦ శిరివెళ్లపాలెంలో శిరివెళ్ల కోటేశ్వరరావుకు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన రూ.18520 చెక్కును గోపు సత్యనారాయణ అందజేశారు. క్లస్టర్ ఇన్‌ఛార్జి లంకె శేషగిరిరావు, యూనిట్ ఇన్‌ఛార్జి మెండు భానుమూర్తి, గుండుబోయిన సుబ్బారెడ్డి, గుండుబోయిన వెంకటేశ్వరరెడ్డి, కోమట్ల రమణారెడ్డి, తుమ్మ ఆంజనేయులు, పరసా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

గూడూరు, న్యూస్‌టుడే : ప్రజాసంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మాజీ సర్పంచి, తెదేపా క్లస్టర్ ఇన్‌ఛార్జి కూనపరెడ్డి పెద్దిరాజు అన్నారు. మండల పరిధిలోని మల్లవోలు గ్రామంలో ఆయనతో పాటు నీటి సంఘం అధ్యక్షుడు బత్తిన వీరబాబు, పీఏసీఎస్ త్రిసభ్య కమిటీ సభ్యుడు పూల నాగరాజు, నాయకులు కడవకొల్లు రామయ్య, గుల్జార్ మహ్మద్, పలగాని మహేష్, పడవల మోహన్ త్రినాథ్, బొల్లా అంకినీడు, దూళిపూడి పూర్ణరంగారావు, విన్నకోట శివ తదితరులు సోమవారం ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల గురించి వివరించడంతో పాటు కరపత్రాలు పంపిణీ చేశారు.

పరిశుభ్రత పాటించండి

పెడన, న్యూస్‌టుడే : పరిశుభ్రతతో అంటు వ్యాధుల నివారణ సాధ్యమని అర్బన్ హెల్త్ సెంటర్ సూపర్‌వైజర్ భట్రాజు సూరిబాబు అన్నారు. స్థానిక 8వ వార్డు జోగానందరావు కాలనీలో సోమవారం పర్యటించిన వైద్య సిబ్బంది ఇంటింటికీ వెళ్లి అంటువ్యాధులు, జ్వరాలపై అవగాహన కల్పించారు. హెల్త్ అసిస్టెంట్లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

క్రీడాకారుల సమస్యలపై దృష్టి పెట్టండి

సమావేశంలో కమలాకర్, డీసీసీ అధ్యక్షుడు శ్రీరామమూర్తి తదితరులు

మచిలీపట్నం(కోనేరు సెంటరు), న్యూస్‌టుడే: జిల్లాలో క్రీడాకారులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ స్పోర్ట్స్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు జీవీవీ కమలాకర్‌రావు కోరారు. పార్టీ ఆదేశాల మేరకు క్రీడాకారుల సమస్యలు తెలుసుకునేందుకు జిల్లాల పర్యటన చేస్తున్న ఆయన సోమవారం నగరంలోని పార్కులు, క్రీడా మైదానాలను పరిశీలించి పార్టీ జిల్లా కార్యాలయంలో నాయకులతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలోని ఇండోర్ స్టేడియం అధ్వానంగా ఉందని, నగరపాలక సంస్థ ప్రధాన పార్కులో వాకింగ్‌ట్రాక్‌తో పాటు క్రీడాకారులకు అవసరమైన మౌలిక సదుపాయాలు లేని విషయాన్ని గుర్తించామన్నారు. యోగాభ్యాసం చేయాలనుకునే వారికి కనీస షెల్టర్ లేదన్నారు. స్పోర్ట్స్ కోటా నిధులను దారిమళ్లించకుండా సక్రమంగా వినియోగించాలన్నారు. సమావేశ అనంతరం తాము గుర్తించిన సమస్యల పరిష్కారం కోరుతూ కలెక్టర్ డీకే బాలాజీకి వినతిపత్రం అందజేశారు.

రిజర్వేషన్ల ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలి

స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు తమకు అనుకూలంగా ఉండేలా పాలక పార్టీలు ప్రయత్నిస్తున్నట్టు తమ దృష్టికి వచ్చిందని డీసీసీ అధ్యక్షుడు అందె శ్రీరామమూర్తి కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. రిజర్వేషన్ల ప్రక్రియను నిబంధనల ప్రకారం పాదర్శకంగా నిర్వహించాలని కోరారు. రిజర్వేషన్ల విషయంలో ఏవైనా అవకతవకలు జరిగితే పార్టీ పరంగా న్యాయపోరాటం చేస్తామని హెచ్చరించారు. స్థానిక సంస్థల్లో అన్ని స్థాయిల్లో పోటీ చేసేందుకు పార్టీ సంసిద్ధంగా ఉందన్నారు. ఓబీసీ సెల్ రాష్ట్ర ఛైర్మన్ శొంఠి నాగరాజు పార్టీ నాయకులు పవన్‌ధీర్, కొడమంచిలి చంద్రశేఖర్, ప్రసాద్, నల్లబోలు కుమారి తదితరులు కలెక్టర్‌ను కలిసిన వారిలో ఉన్నారు.

ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్
(ప్రభుత్వరంగ షెడ్యూల్డ్ బ్యాంక్)
గూడూరు బ్రాంచి

స్వాధీనత నోటీసు (స్థిరాస్తి కొరకు)
(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8(1) క్రింద)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 (2002 యొక్క యాక్ట్ నెం.54) ప్రకారము ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్, **గూడూరు** బ్రాంచి యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి సెక్షన్ 13(12)కు అనుబంధమైన రూల్ 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో దిగువ వివరించిన ఋణగ్రహీతలు / కో-ఆబ్లిగెంట్/ హామీదారు / తనఖాదారు చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ. 3,02,622/-** (అక్షరాలా మూడు లక్షల రెండు వేల ఆరు వందల ఇరవై రెండు రూపాయలు మాత్రమే) నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా **తేదీ. 03.06.2026** న డిమాండ్ నోటీసు జారీ చేయబడింది.

ఋణగ్రహీత: **1. శ్రీమతి వీరగాని కనక దుర్గ,** భర్త: వి. భరత్ కుమార్, నివాసం: డి.నెం. 14/293, ఫైర్ స్టేషన్ పక్కన, ఈడేపల్లి, మచిలీపట్నం, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్-521001. **కో-ఆబ్లిగెంట్/హామీదారు: 2. శ్రీ వీరగాని భరత్ కుమార్,** తండ్రి: వి. మహంకాళి రావు, నివాసం: డి.నెం. 14/293, ఫైర్ స్టేషన్ పక్కన, ఈడేపల్లి, మచిలీపట్నం, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్-521001. **తనఖాదారు/లు: శ్రీమతి వీరగాని కనక దుర్గ,** భర్త: వి. భరత్ కుమార్, నివాసం: డి.నెం. 14/293, ఫైర్ స్టేషన్ పక్కన, ఈడేపల్లి, మచిలీపట్నం, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్-521001.

ఋణగ్రహీత బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 నందలి రూల్ 8 ప్రకారము **తేదీ. 28-08-2026** న దిగువ పేర్కొన్న ఆస్తిని స్వాధీనము చేసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయునది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ వారికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ. 3,11,864/-** (అక్షరాలా మూడు లక్షల పదకొండు వేల ఎనిమిది వందల అరవై నాలుగు రూపాయలు మాత్రమే) మరియు **ది. 10.08.2026** నుండి వడ్డీ మరియు ఇతర ఖర్చులతో ఛార్జీకి లోబడి వుండునని ఇందుమూలముగా ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

తనఖా పెట్టిన సదరు ఆస్తుల విమోచనకు ఋణగ్రహీతలు వారికి నిర్దేశించిన కాల వ్యవధి సదరు చట్టములోని సెక్షన్ 13(8) ప్రకారం కలిగియుందురనీ తెలియజేయడమైనది.

స్థిరాస్తి వివరములు

స్థల వివరాలు: ఖాళీ స్థలము యొక్క తనఖా, ప్రాంతము: డోర్ నెం. 16/290 దగ్గర, వార్డ్ నెం. 16, మాచవరం, మచిలీపట్నం, సర్వే నెం: 59/1ఎ, విస్తీర్ణం: 98.22 చదరపు గజాలు, యజమాని పేరు: శ్రీమతి వీరగాని కనక దుర్గ, భర్త: వి. భరత్ కుమార్. **హద్దులు: ఐటమ్ నెం. 1: 85.00 చదరపు గజాల ఖాళీ స్థలము. తూర్పు:** కోన రామమోహనరావు గారి స్థలము-26.30 అడుగులు, **దక్షిణం:** కోన వెంకటరత్నము గారి ఇల్లు-29.00 అడుగులు, **పడమర:** తలారి నాంచారయ్య గారి కాంపౌండ్ గోడ- 26.30 అడుగులు, **ఉత్తరం:** నా స్థలము యొక్క భాగము మరియు నా స్వంత 4 అడుగుల దారి-29.60 అడుగులు, **ఐటమ్ నెం. 2: 13.22 చదరపు గజాల స్వంత దారి తూర్పు:** వీరగాని కనకదుర్గ గారి స్థలము-29.90 అడుగులు, **దక్షిణం:** 1వ ఐటమ్-04.00 అడుగులు, **పడమర:** తలారి నాంచారయ్య గారి కాంపౌండ్ గోడ-29.90 అడుగులు, **ఉత్తరం:** 1వ ఐటమ్-04.00 అడుగులు.

తేది: 28.08.2026 అధీకృత అధికారి
ప్రదేశము: గూడూరు ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్

(c) eenadu

పెనమలూరు

• పెనమలూరు • గన్నవరం

వార్డులు.. పోలింగ్ కేంద్రాల తుది జాబితా విడుదల

ఉంగుటూరు, న్యూస్‌టుడే: గ్రామ పంచాయతీ వార్డులు, పోలింగ్ కేంద్రాల తుది జాబితా విడుదల చేసినట్లు ఎంపీడీవో సత్యకుమార్ తెలిపారు. సోమవారం స్థానిక మండల ప్రజా పరిషత్తు కార్యాలయ నోటీసు బోర్డులో వార్డులు, పోలింగ్ కేంద్రాల తుది జాబితాను అధికారులు ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలో 27 గ్రామ పంచాయతీలు ఉన్నాయని, వాటిల్లో 242 వార్డులు ఉండగా, 242 పోలింగ్ కేంద్రాలను గుర్తించినట్లు వివరించారు. మొత్తం 44,134 మంది ఓటర్లు ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయం పర్యవేక్షకులు జేవీఎస్ఆర్‌కే ప్రసాద్, సీనియర్ అసిస్టెంట్ పి.బ్రహ్మానందరావు, జూనియర్ అసిస్టెంట్ రత్నశేఖర్, ధీరజ్ తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

కానూరు : 80085 74647 హనుమాన్‌జంక్షన్, 98486 27585

స్పందన: ★ గన్నవరం రాయ్‌నగర్ పరిసరాల్లో డ్రెయిన్లలో పూడిక నెలకొని మురుగు ముందుకు కదలడం లేదు. నివాసితుల సమస్యను ఈవో చెన్నకేశవులు దృష్టికి తీసుకెళ్లగా.. ఆయన స్పందించి సిబ్బందితో పూడిక తీయించారు. ★ కేసరపల్లి శివారు చెంచులకాలనీలో నిలిచిన మురుగుతో దోమలు వ్యాపించి అనారోగ్యాలు పాలవుతున్నామని స్థానికులు సమస్యను ఈవో ప్రసాద్ దృష్టికి తీసుకెళ్లగా.. ఆయన స్పందించి సిబ్బందిని పంపి పరిసరాలు శుభ్రం చేయించారు. **- న్యూస్‌టుడే, గన్నవరం గ్రామీణం**

★ పెనమలూరులోని ట్యాంకుల నుంచి సరఫరా అవుతున్న తాగునీటిలో నలకలు వస్తున్నాయంటూ గ్రామస్థులు చేసిన ఫిర్యాదుపై గ్రామ కార్యదర్శి అహ్మద్ స్పందించారు. గ్రామంలో ఐదు మంచినీటి ట్యాంకులను, వీటికి చెందిన 22 స్కవర్ వాల్వులను శుభ్రం చేయించారు. ★ పెనమలూరు ప్రధాన రహదారిలో కొన్ని వీధి దీపాలు వెలగడం లేదని గ్రామస్థులు కార్యదర్శి అహ్మద్‌కు తెలుపగా ఆయన స్పందించి సిబ్బందిని పంపి పనిచేయని ఆరు దీపాల స్థానంలో కొత్తవి ఏర్పాటు చేశారు. ★ గంగూరు ప్రధాన గ్రామంలో దోమల బెడద అధికంగా ఉందని పోస్టాఫీసు బజారు, మసీదు ప్రాంతాల నివాసితులు కార్యదర్శి ప్రకాష్‌నాథ్‌కు తెలుపగా స్పందించిన ఆయన ఆ ప్రాంతాల్లో గడ్డి, దోమల నివారణ మందులను చల్లించారు. ★ గంగూరు మసీదు సమీపంలో ట్యాంకు నుంచి సరఫరా అవుతున్న తాగునీరు వాసన రావడంతో పాటు నలకలు వస్తున్నాయని ఆ ప్రాంతవాసులు తెలుపగా గ్రామ కార్యదర్శి ప్రకాష్‌నాథ్ స్పందించి ట్యాంకును శుభ్రం చేయించారు.

★ గోసాల ఎస్సీ కాలనీ, ప్రధాన గ్రామం పరిధిలోని డ్రెయిన్లలో పూడిక తీయడం లేదని స్థానికులు తెలుపగా కార్యదర్శి కూర్మారావు ఆయా ప్రాంతాల్లోని కాలువల్లో పూడిక తీయించి బ్లీచింగ్ చల్లించారు. **- న్యూస్‌టుడే, పెనమలూరు**

★ కానూరు మురళీనగర్‌లో గత కొన్ని రోజులుగా కాలువలో పూడిక తీయక ఇబ్బంది పడుతున్నామని స్థానికులు కమిషనర్ షేక్ నజీర్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన స్పందించి సిబ్బందిని పంపి పూడిక తీయించారు. **- న్యూస్‌టుడే, కానూరు, పోరంకి**

ఉయ్యూరు మండలంలో..

ఉయ్యూరు గ్రామీణం: మండలంలోని 11 గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలను క్షేత్ర స్థాయిలో అధికారులు పరిశీలించారు. వాటిపై ఓటర్లు, రాజకీయ నాయకుల నుంచి అభ్యంతరాలు స్వీకరించారు. వీటికి సంబంధించిన తుది జాబితా తయారు చేశారు. దీనిని సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో జీఎస్వీ శేషగిరిరావు నోటీస్ బోర్డులో పెట్టారు. ఈ జాబితా అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాల నోటీస్ బోర్డుల్లో ఉంటుంది. ఓటర్లు పరిశీలించాలని ఎంపీడీవో కోరారు.

మూడు చక్రాల సైకిల్ అందజేత

పెనమలూరు, న్యూస్‌టుడే: ఉయ్యూరు రూరల్ మండలం కడవకొల్లు గ్రామానికి చెందిన దివ్యాంగుడు నడకుదురు ఏసుబాబుకు ప్రభుత్వం సమకూర్చిన బ్యాటరీతో నడిచే మూడు చక్రాల సైకిల్‌ను బోడే ప్రసాద్ ఛారిటబుల్ ట్రస్టు అధ్యక్షుడు వెంకట్రామ్ సోమవారం పోరంకి ఎమ్మెల్యే కార్యాలయంలో లబ్ధిదారుకు అందజేశారు.

గంగిరెద్దుల కళ సంస్కృతి.. సంప్రదాయాలకు ప్రతీక

తెంపల్లి: సంఘ నాయకులతో ఐక్యత చాటుతున్న ఎమ్మెల్యే వెంకట్రావు, నాయకులు

తెంపల్లి, కేసరపల్లి(గన్నవరం గ్రామీణం), న్యూస్‌టుడే: గంగిరెద్దుల కులస్థుల సమస్యలను అసెంబ్లీ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. గన్నవరం మండలం తెంపల్లి, కేసరపల్లి గ్రామాల్లో సోమవారం ఆయన పర్యటించారు. తొలుత తెంపల్లిలో జరిగిన సంచార జాతుల విముక్తి దినోత్సవంలో ఏపీ రహదారుల అభివృద్ధి సంస్థ డైరెక్టర్ గరికిపాడి శివశంకర్‌తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. స్థానిక కుల సామాజిక భవనం వద్ద జెండాను ఆవిష్కరించారు. గంగిరెద్దుల కళ గ్రామీణ సంస్కృతి, తెలుగు సంప్రదాయాలకు ప్రతీక అన్నారు. గంగిరెద్దుల కులాన్ని గుర్తించడంతో పాటు వారి సంక్షేమానికి చేపట్టాల్సిన చర్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. అనంతరం సీసీ రోడ్డును ప్రారంభించి ప్రభుత్వ పథకాలను వివరించారు. ఆ సంఘ కర్ణాటక రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాసులు, హేబేల్ రాజు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సమస్యల పరిష్కారానికి ఆదేశాలు

రాష్ట్రాభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. గన్నవరం మండలం కేసరపల్లి దుర్గాపురం, చెంచులకాలనీలో 'రెండేళ్ల నమ్మకం-అభివృద్ధి, సంక్షేమం' కార్యక్రమం ఇంటింటికీ తిరిగి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను వివరించారు. పలువురు స్థానిక సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొని రాగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. తొలుత గ్రామంలో రూ.10.03 లక్షలతో నిర్మించిన తాగునీటి యూనిట్‌ను ప్రారంభించారు. అనంతరం కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అందుకోండి వైద్య సేవలు

ప్రారంభమైన మూడు ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌లు

తాడిగడప, కానూరు, న్యూస్‌టుడే: తాడిగడప పురపాలికలోని కానూరు, యనమలకుదురులో కూటమి ప్రభుత్వం ప్రజలకు మరిన్ని వైద్యసేవలు అందిచడానికి నాలుగు ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ అండ్ వెల్నెస్ సెంటర్లు ఏర్పాటు చేసింది. అందులో మూడింటిని ఆగస్టు 27న ఎమ్మెల్యే బోడే ప్రసాద్ ప్రారంభించారు. వాటి ద్వారా స్థానికంగా ఉండే ప్రజలకు రక్త పరీక్షలతో పాటు ఇతర వైద్య సేవలు అందించనున్నారు.

గత వైకాపా ప్రభుత్వంలో ఆగిన నిర్మాణాలు

గత వైకాపా ప్రభుత్వ హయాయంలో వీటిని విలేజ్ హెల్త్ క్లినిక్‌లుగా నిర్మాణం చేపట్టారు. ఒక్కో దానికి రూ.17 లక్షలు కేటాయించి మధ్యలో ఆపివేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఒక్కో క్లినిక్‌కు రూ.27 లక్షలు కేటాయించి నిర్మాణాలు పూర్తిచేసి ప్రజలకు అందించారు. మొత్తం ఈ మూడు సెంటర్లకు రూ.81 లక్షలు కేటాయించి సుందరంగా తీర్చిదిద్ది అందుబాటులోకి తెచ్చారు. ★ కానూరు పోలీస్ స్టేషన్ వెనక ఒకటి, తులసీనగర్ అంగన్‌వాడీ కేంద్రం పక్కన ఒకటి, యనమలకుదురు పాత పంచాయతీ ఆఫీస్ పక్కన ఒక కేంద్రాన్ని ఏర్పాటు చేయగా ఇవి అందుబాటులోకి వచ్చాయి.

105 రకాల మందులు.. 14 రకాల రక్తపరీక్షలు

ఈ ఆరోగ్య కేంద్రాల్లో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఉంటారు. ఒక ఏఎన్ఎం, ఆ సచివాలయ పరిధిలోని ఏఎన్ఎంలు ఆరోగ్య సేవలు అందిస్తారు. రోజూ ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు అందుబాటులో ఉంటారు. ఈ కేంద్రాలలో

బీపీ పరీక్షిస్తున్న కమ్యూనిటీహెల్త్ ఆఫీసర్

105 రకాల మందులు, 14 రకాల రక్త పరీక్షలు, 12 రకాల వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయి. అత్యవసర పరిస్థితుల్లో సీహెచ్‌వో కేంద్రంలోనే నివాసం ఉంటారు. వారు వైద్యసేవలు అందించేలా ఏర్పాట్లు చేస్తున్నారు.

త్వరలో నాలుగో కేంద్రం ప్రారంభం - బిజిలీ శ్రీనివాస్, సీనియర్ వైద్యాధికారి

యనమలకుదురులో మరో ఆరోగ్య కేంద్ర భవన నిర్మాణం పూర్తయ్యింది. అక్కడ కూడా సిబ్బందిని నియమించి ప్రజలకు వైద్య సేవలు అందుబాటులోకి తీసుకువస్తాం. అవసరమైన రక్తపరీక్షలు చేయించుకుని మందులు తీసుకువెళ్లవచ్చు. ముఖ్యంగా గర్భిణులకు టీకాలు, బాలింతలకు అవసరమైన వైద్యసేవలు, జాతీయ ఆరోగ్య కార్యక్రమాల నిర్వహణ, 104 సంచార చికిత్సా కేంద్రాల సేవలు ప్రతి 15 రోజులకోసారి ఇక్కడ వైద్యాధికారితో అందించటం జరుగుతుంది.

నైపుణ్యాలు అందిపుచ్చుకుంటే విజయం

కానూరు, న్యూస్‌టుడే: సాంకేతిక విద్యార్థులు మొదటి సంవత్సరం నుంచే పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాలు అందిపుచ్చుకోవాలని కోడ్ జ్ఞాన్ సంస్థ సీఈవో ఉప్పుగుండ్ల సాయిరామ్ అన్నారు. సోమవారం పీవీపీ సిద్ధార్థలో మొదటి సంవత్సరం విద్యార్థులకు జరిగిన ఓరియంటేషన్ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కేవలం మార్కులు మాత్రమే కాకుండా నైపుణ్యాలు అందిపుచ్చుకుంటేనే విజయం సాధిస్తారన్నారు. ప్రిన్సిపల్ శివాజీబాబు, శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

రక్షిత పథకాల వద్ద శుభ్రతా చర్యలు

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: గన్నవరం నియోజకవర్గ వ్యాప్తంగా రక్షిత మంచినీటి పథకాల వద్ద పరిశుభ్రత చర్యలు చేపట్టారు. 'నిర్వహణ నీరు గార్చేస్తున్నారు' శీర్షికన తాగునీటి పథకాల వద్ద నెలకొన్న అపరిశుభ్రతపై సోమవారం 'ఈనాడు'లో వార్త ప్రచురించింది. దీనికి స్పందించిన గ్రామీణ నీటి సరఫరా విభాగం డీఈ సుధాకర్, గ్రామ పంచాయతీ కార్యదర్శుల సమన్వయంతో ట్యాంకులతో పాటు, పరిసరాలను శుభ్రం చేయించే పనులు చేపట్టారు.

'ఆర్ఎంపీ క్లినిక్‌లపై తనిఖీలు నిర్వహించండి'

పోరంకి, న్యూస్‌టుడే: తాడిగడప పురపాలికలో పుట్ట గొడుగుల్లా పుట్టుకొస్తున్న ఆర్ఎంపీ క్లినిక్‌లపై అధికారులు తనిఖీలు నిర్వహించాలని దళిత బహుజన ఫ్రంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోసనం రాము అన్నారు. సోమవారం పోరంకిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పురపాలిక పరిధిలో 2.5 లక్షల జనాభా నివసిస్తున్నారని వారిలో పేదలు అస్వస్థతకు గురైన సమయంలో ఈ క్లినిక్‌లపై ఆధారపడుతున్నారన్నారు. ఈ క్లినిక్‌లు జనాన్ని జలగల్లా పీల్చేస్తున్నాయన్నారు. అర్హత ఉన్న వైద్యుల పర్యవేక్షణ ఉందా? లేక అనుమతులు లేకుండానే వైద్యం చేస్తున్నారా? అని విషయాన్ని అధికారులు తేల్చాలన్నారు. గత సంవత్సరం కానూరులో జిల్లా వైద్యాధికారి ఫస్టు ఎయిడ్ సెంటర్‌ను సీజ్ చేశారని మళ్లీ ఎటువంటి అనుమతులు లేకుండా ప్రస్తుతం వైద్యసేవలు అందిస్తున్నారన్నారు.

పాడిరైతుల సంక్షేమమే లక్ష్యం

బోనస్ పంపిణీ చేస్తున్న కృష్ణా మిల్క్ యూనియన్ డైరెక్టర్లు బాలవర్ధనరావు, నాని తదితరులు

గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే: పాడి రైతుల సంక్షేమం, వారి ఆర్థికాభివృద్ధే లక్ష్యంగా కృష్ణా మిల్క్ యూనియన్ పనిచేస్తోందని డైరెక్టర్లు డా.బాలవర్ధనరావు, పాలడుగు నాని అన్నారు. గన్నవరం మండలం గొల్లనపల్లి మహిళా పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయక సహకార సంఘంలో 2024-25 ఆర్థిక సంవత్సరానికి వచ్చిన రూ.1.62 లక్షల లాభానికి సంబంధించిన బోనస్‌ను సోమవారం పంపిణీ చేశారు. పాలసేకరణ ధర రూ.3 పెంచడంతో పాటు ఇతర సంక్షేమ పథకాలను పాడి రైతులకు అందిస్తున్నట్లు తెలిపారు. సంఘ అధ్యక్షురాలు పల్లగాని శ్రీదేవి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో గ్రామపెద్దలు యనమదల సతీష్, నాగులు, చిన్న ఆగిరిపల్లి సొసైటీ అధ్యక్షులు రాంబాబు, మేనేజర్ యశ్వంత్, సిబ్బంది పాల్గొన్నారు.

కాలనీకి వెళ్లాలంటే భయం.. భయం

రహదారి పక్కనే పెరిగిన ముళ్ల పొదలు

వణుకూరు(పెనమలూరు), న్యూస్‌టుడే : వణుకూరు భవిష్య కాలనీకి వెళ్లాలంటే కాలనీవాసులు భయాందోళనకు గురవుతున్నారు. స్థానిక పడమట చెరువు కట్టపై నుంచి కాలనీకి వెళ్లాల్సి ఉండగా దారి పొడవునా గుబురుగా పెరిగిన పిచ్చిచెట్లు, ముళ్ల కంపలతో ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి సమయాల్లో వీటి నుంచి విషపురుగులు, సర్పాలు రహదారి పైకి చేరుతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చీకట్లో ఎప్పుడు ఏ ప్రమాదం ఎదురవుతుందోనని వాపోతున్నారు. పైగా చెరువు మలుపు నుంచి కాలనీ వరకూ రాత్రుళ్లు ఇతర ప్రాంతాల నుంచి కొందరు యువకులు ఆటోలు, ద్విచక్ర వాహనాలపై వచ్చి మద్యం తాగుతున్నారు. పంచాయతీ అధికారులు, పోలీసులు ఈ ప్రాంతంలోని సమస్యలను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

చిన్న పరిశ్రమల స్థాపనపై అవగాహన


ధ్రువపత్రాలు అందిస్తున్న పారిశ్రామికవేత్త పవన్‌కళారావు

కానూరు: బిజినెస్ మెనేజ్‌మెంట్ విద్యార్థులకు చిన్న పరిశ్రమలు, ఎంఎస్ఎంఈల స్థాపన, తయారీ రంగం, ఆవిష్కణలపై పూర్తి స్థాయిలో అవగాహన ఉండాలని ప్రముఖ పారిశ్రామికవేత్త కేవీఎన్ పవన్‌కళారావు అన్నారు. సోమవారం పీవీపీ సిద్ధార్థ ఇంజినీరింగ్ కళాశాలలో జాతీయ చిన్న పరిశ్రమల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడారు. ఎంబీఏ విద్యార్థులు బెస్ట్ ఫ్రం వేస్ట్ అనే అంశంలో భాగంగా తయారు చేసిన నమూనాలను ఆయన పరిశీలించారు. వారు ప్లాస్టిక్ సీసాలు, పనికిరాని వస్త్రాలు, కొబ్బరిచిప్పలతో విలువను జోడించే వస్తువులను రూపొందించారు. అనంతరం విజేతలకు బహుమతులు, ధ్రువపత్రాలు అందించారు. ప్రిన్సిపల్ శివాజీబాబు, ఎంబీఏ విభాగాధిపతి ఆదిలక్ష్మి పాల్గొన్నారు.

రహదారుల అభివృద్ధికి ప్రాధాన్యం

పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బోడే ప్రసాద్

ఉయ్యూరు గ్రామీణం, న్యూస్‌టుడే: వైకాపా ఐదేళ్ల పాలనలో తీవ్ర నిర్లక్ష్యానికి గురై దెబ్బతిన్న రహదారులన్నింటికీ కూటమి ప్రభుత్వం ప్రథమ పాధాన్యం ఇచ్చి అభివృద్ధి చేస్తోందని ఎమ్మెల్యే బోడే ప్రసాద్ అన్నారు. రూ.2.25 కోట్లతో నిర్మించే మూర్తిరాజుగూడెం-కుందేరు లింక్ రోడ్డు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ రహదారిని అభివృద్ధి చేయడం వల్ల రెండు ప్రాంతాల మధ్య రవాణా సౌకర్యాలు మరింత మెరుగుపడటంతో పాటు ప్రజలు, రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

ఏరో స్కేట్‌బాల్ ఛాంపియన్‌షిప్‌లో ప్రతిభ

యతిన్‌పవన్

పెనమలూరు,న్యూస్‌టుడే: ఇండో-నేపాల్ ఏరో స్కేట్‌బాల్ ఛాంపియన్‌షిప్‌లో కానూరుకు చెందిన యతిన్‌పవన్ ప్రతిభ చాటాడు. ఆగస్టు 19 నుంచి 21 వరకూ నేపాల్‌లోని పోఖ్రాలో ఈ పోటీలు జరగ్గా యతిన్ పవన్ బంగారు, వెండి పతకాలు సాధించాడు. ఇతను రవీంద్ర భారతి నెక్స్ట్‌జెన్ పాఠశాలలో ఐదో తరగతి చదువుతున్నాడు. యతిన్ పవన్ పాల్గొన్న టీమ్‌కు బంగారు పతకం, హార్డిల్స్ పోటీల్లో వ్యక్తిగతంగా కాంస్య పతకం వచ్చిందని తల్లిదండ్రులు శ్రీచందన కొండవీటి, పవన్ పాగోలు, కోచ్ షేక్ ఖాదర్‌బాషాలు సోమవారం వెల్లడించారు.

ఈత పోటీలో విద్యార్థిని సత్తా

త్రితేమౌర్యను అభినందిస్తున్న ప్రిన్సిపల్ ప్రతిమ తదితరులు

కానూరు, న్యూస్‌టుడే: కానూరు స్కాట్‌స్పైన్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో 6వ తరగతి చదువుతున్న త్రితేమౌర్య యాదగాని అంతర్ పాఠశాలల స్విమ్మింగ్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో 4 స్వర్ణ పతకాలు సాధించి సత్తా చాటిందని ప్రిన్సిపల్ చలసాని ప్రతిమ పేర్కొన్నారు. రోటరీ మిడ్ టౌన్ విజయవాడ ఆధ్వర్యంలో నిర్వహించిన 50, 100 మీటర్ల ఫ్రీస్టైల్, 50, 100 మీటర్ల బ్యాక్‌స్ట్రోక్ విభాగాల్లో ఈ పతకాలు సాధించిందన్నారు. ఆమెను పాఠశాల ఛైర్మన్ వీరమాచనేని వంశీకృష్ణ, డైరెక్టర్ శాంతి, సీఈవో జాహ్నవి, కోచ్‌లు అభినందించారు.

ఈనాడు

దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు

Cell: 98496 97616

నాట్లు వేసినా.. చింత తీరలేదు

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే

ఎల్‌నినో ప్రభావంతో డెల్టాలో వరి సేద్యం కీలక దశలో ప్రతికూలంగా తయారైంది. ఈ ఏడాది ఆరంభం నుంచి వరుణుడి జాడ లేక, కాల్వలకు సక్రమంగా నీరు రాక కర్షకులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. అధికారులు నాట్లు వేయకుండా ఆరుతడి పంటల సాగుకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించినా. . నాట్లు వేసేశారు. కానీ ఇప్పుడు నీరందక పొలాల్లో నెర్రెలు రావడం, ఇంజిన్లు పెట్టుకున్నా ఆయకట్టు చివరి భూములకు సాగు నీరందడం లేదు. దిగుబడిపై ఆశలు వదులుకోవాల్సిందేనంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

★ కృష్ణా తూర్పు డెల్టాలో భాగమైన ఏలూరు కాల్వ పరిధిలో కృష్ణా, ఏలూరు జిల్లాల్లో కలిపి సుమారుగా 1.15 లక్షల ఎకరాల ఆయకట్టు ఉంది. ఇందులో గన్నవరం నియోజకవర్గ పరిధిలోనే 55 వేల ఎకరాల వరకు ఉంది. రోజుకు 1,300 క్యూసెక్కులకు పైగా విడుదల చేస్తేనే సక్రమంగా నీరందుతుంది. కానీ నీటి ఎద్దడి కారణంగా గత కొన్ని వారాల కిందట వరకు 600 క్యూసెక్కులే విడుదల చేశారు. ఆ తర్వాత కర్రనాచు తొలగింపు కోసం వారం రోజులు నీరు నిలిపివేశారు. ప్రస్తుతం 1,100 క్యూసెక్కులపైనే ప్రవాహం కొనసాగుతున్నా పొలాలకు పూర్తి స్థాయిలో నీరు అందడం లేదు.

నియోజకవర్గంలో సాగు విస్తీర్ణం (ఎకరాల్లో..)

గన్నవరం	14,702
ఉంగుటూరు	25,000
బాపులపాడు	15,452

రామన్నగూడెంలో ఇంజిన్ నుంచి ట్యూబులు వేసి మురుగు నీరు పెట్టేందుకు రైతుల పాట్లు

పెరిగిన ఖర్చులు

ఇంజిన్లకు నీరు అందడం లేదు

ప్రభుత్వం కాల్వ నీటిని తాగునీటి అవసరాలకు మాత్రమే ఉపయోగించుకోవాలని సూచించడంతో పొలాలకు నీరు అంతంతమాత్రంగా మారింది. దీంతో రైతులు వాగులు, మురుగు కాల్వలపై ఇంజిన్లు పెట్టి నీరందించేందుకు నానా పాట్లు పడుతున్నారు.

ఎకరాకు రూ.1,000 ఖర్చు - ఆంజనేయులు, రామన్నగూడెం

17 ఎకర పొలం కౌలుకు తీసుకుని సాగు చేస్తున్నాను. ఇప్పటికే పెట్టుబడి చాలా పెట్టాను. ఈ దశలో నీరు లేకుండా పోయింది. మురుగు బోదెల్లో అట్టడుగున ఉన్న నీటిని ఇంజిన్ సాయంతో తోడి, ట్యూబుల ద్వారా పెట్టాల్సి వస్తుంది. దీనికోసం ఒక్కో తడికి ఎకరాకు రూ.1,000 వరకు అదనంగా ఖర్చు చేయాల్సి వస్తుంది.

పలువురికి ఆర్థిక సాయం

నగదు అందిస్తున్న మానవత నిర్వాహకులు

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: మానవత స్వచ్ఛంద సంస్థ తరపున సోమవారం పలువురికి ఆర్థిక సాయం అందించారు. బీటెక్ విద్యార్థులు గురిమెళ్ల మేఘనకు రూ.15 వేలు, మూకల లిఖిత లాస్యశ్రీకు రూ.10 వేలు, గుండె శస్త్రచికిత్స చేయించుకుంటున్న కొయ్యూరుకు చెందిన కె.ఏసుకి రూ.10 వేలు, జడ్పీటీసీ మాజీ సభ్యుడు సుంకర సుభాష్‌చంద్రబోస్ వ్యక్తిగతంగా రూ.10 వేలు అందించారు. మానవత కన్వీనర్ మారుబోయిన కోటేశ్వరరావు, గంటా ఇందిరాదేవి, పాటోలు గణేష్, వేగిరెడ్డి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి రంగారావు విశేష కృషి

గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే: పేద, మధ్య తరగతి విద్యార్థుల విద్యాభివృద్ధికి విశేష కృషి చేసిన తమలం రంగారావు సేవలు అభినందనీయమని గుడివాడ డీవైఈవో కొండా రవికుమార్ అన్నారు. గన్నవరం మండలం అల్లాపురం ఎంపీపీ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు రంగారావు సోమవారం ఉద్యోగ విరమణ చేశారు. ఈ సందర్భంగా రంగారావును హెచ్ఎం పార్వతీ, ఇతర ఉపాధ్యాయులు, ఎంఈవో కార్యాలయ సిబ్బందితో కలిసి సత్కరించారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

పెనమలూరు, న్యూస్‌టుడే: ద్విచక్రవాహనం ఢీకొని తీవ్రగాయాలపాలైన గుర్తు తెలియని వ్యక్తి(55) ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. గత శనివారం గంగూరు డీమార్ట్ ఎదురుగా ఇతను బందరు రోడ్డు దాటుతుండగా వేగంగా వస్తున్న ఓ ద్విచక్రవాహనం ఢీకొట్టింది. దీంతో తీవ్రంగా గాయపడిన అతడిని స్థానికులు నగరంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఇతను ఆదివారం అర్ధరాత్రి మృతి చెందాడు. మృతుని ఒంటిపై గోధుమ రంగు చొక్కా, నలుపురంగు ప్యాంటు ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

CHANGE OF NAME
I, KALAPALA ATCHUTARAMAIAH S/o KALAPALA RAMARAO (late), Residing at D.No: 8-15/2, VJA Road, Hanuman Junction, Bapulapadu, Krishna District, Andhra Pradesh, India -521105. I have changed my name from **KALAPALA ACHYUTA RAMAIAH (Old Name)** to **KALAPALA ATCHUTARAMAIAH (New Name)** for all purposes.

'సర్'.. ఓటు ముఖ్యం కదా

డిప్యూటీ ఎంపీడీవో లక్ష్మయ్యకు ధ్రువపత్రాలు అందజేస్తున్న వెంకటేశ్వరరావు

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: బాపులపాడుకు చెందిన 92 సంవత్సరాల యార్లగడ్డ వెంకటేశ్వరరావు సరిగా నడవలేని పరిస్థితుల్లోనూ తన ఓటు హక్కు కాపాడుకునేందుకు సోమవారం గ్రామ పంచాయతీ కార్యాలయానికి వచ్చారు. 2002 సర్ జాబితాకు, ప్రస్తుత జాబితాకు ఆయన తండ్రి పేరులో స్వల్ప తేడా ఉందని నోటీసులు జారీ కావడంతో అవసరమైన ధ్రువపత్రాలు సమర్పించేందుకు ఎవరి సాయం లేకుండా వచ్చారు.

★ బాపులపాడు ఇందిరానగర్‌లో పలు చోట్ల దట్టంగా పొదలు, పిచ్చిమొక్కలు పెరిగిపోయి అపరిశుభ్ర వాతావరణం నెలకొన్న విషయాన్ని ఈవో సురేష్‌కు తెలియజేయగా సోమవారం పారిశుద్ధ్య కార్మికులతో వాటిని తీయించారు. ★ కానుమోలులో ప్రధాన రహదారుల వెంట చెత్త పేరుకుపోయిన విషయాన్ని పంచాయతీ కార్యదర్శి సుభాష్‌కు తెలియజేయగా సోమవారం పారిశుద్ధ్య కార్మికులతో వాటిని శుభ్రం చేయించారు. **- న్యూస్‌టుడే, హనుమాన్‌జంక్షన్**

దుర్గగుడి నిత్యాన్నదాన పథకానికి విరాళం

దాత రాఘవేంద్రప్రసాద్‌కు అమ్మవారి చిత్రపటం అందజేస్తున్న పాలకమండలి ఛైర్మన్ రాధాకృష్ణ

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: శ్రీదుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం నిత్యాన్నదాన పథకానికి గన్నవరం మండలం ముస్తాబాద్ వాస్తవ్యులు జి. రాఘవేంద్ర ప్రసాద్ రూ.లక్ష విరాళాన్ని సోమవారం అందజేశారు. దాత కుటుంబ సభ్యులకు దేవస్థానం సిబ్బంది ఆలయ మర్యాదలతో దర్శనం చేయించారు. దేవస్థానం పాలకమండలి ఛైర్మన్ రాధాకృష్ణ వారికి విరాళం రసీదుతోపాటు అమ్మవారి చిత్రపటం, శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు.

దోమల నిర్మూలన చర్యలు

ఉప్పులూరు (కంకిపాడు), న్యూస్‌టుడే : మలేరియా, డెంగీ, విష జ్వరాలు వంటి వ్యాధులు వ్యాపించకుండా ముందస్తు జాగ్రత్తల్లో భాగంగా సోమవారం ఉప్పులూరులో దోమల నిర్మూలన చర్యలు చేపట్టారు. నిల్వ ఉన్న నీరు, మురుగు తొలగింపుతో పాటు సమస్యాత్మక ప్రాంతాల్లో దోమల నివారణ మందు పిచికారీ చేయించారు. పరిసర కంకిపాడు, ఉయ్యూరులో ఎదురైన డయేరియా కేసులను దృష్టిలో ఉంచుకుని ఆహారం, తాగునీరు, వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతపై ఇంటింటికీ వెళ్లి అవగాహన కల్పిస్తున్నామని సబ్ యూనిట్ అధికారి శ్రీనివాసరావు తెలిపారు. ప్రత్యేక పారిశుద్ధ్య పనులను కార్యదర్శి వెంకటేశ్వరరావు, హెచ్ఏ శ్యాంప్రసాద్ పర్యవేక్షిస్తున్నారు.

కొనసాగుతున్న ప్రత్యేక వైద్య శిబిరం

ఆరోగ్య పరిస్థితి తెలుసుకుంటున్న వైద్యాధికారులు, సిబ్బంది

కంకిపాడు, న్యూస్‌టుడే: కంకిపాడు అంకమ్మతల్లి గుడి వీధిలో నెలకొన్న డయేరియా పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని స్థానికంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక వైద్య శిబిరం కొనసాగుతోంది. దీనిలో భాగంగా ఉప్పులూరు పీహెచ్‌సీ వైద్యాధికారిణి సాయినిఖిత, సిబ్బందితో కలిసి సోమవారం ఇంటింటి సర్వే నిర్వహించారు. ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేశారు. వ్యాధి బారిన పడినవారు క్రమంగా కోలుకుంటున్నట్లు తెలిపారు. కొత్త కేసులు నమోదు కాలేదని వైద్యాధికారులు స్పష్టం చేశారు.

విద్యార్థుల్లో ఆవిష్కరణలకు స్పార్క్

నున్న: నున్న వికాస్ కళాశాలలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్(ఆర్‌టీఐహెచ్), ఏపీ సహకారంతో స్పార్క్-5 క్యాంప్ సోమవారం ప్రారంభమైంది. కార్యక్రమానికి ఆర్‌టీఐహెచ్ జాయింట్ డైరెక్టర్ హరిబాబు వెంకటేశ్వరన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. విద్యార్థుల్లో ఆవిష్కరణ, పరిశోధన, స్టార్టప్ ఆలోచనలు, సమస్య పరిష్కార నైపుణ్యాలను పెంపొందించడమే శిక్షణ లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు. సంస్థ ఛైర్మన్ ఎన్.సత్యనారాయణరెడ్డి పరిశోధన, ఆవిష్కరణలకు యాజమాన్యం పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ డా.పీఎస్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

(c) eenadu

గుడివాడ
• గుడివాడ • పామర్రు • అవనిగడ్డ

ఆర్మీ క్యాంపునకు ఎంపిక

విద్యార్థులను అభినందిస్తున్న పాలకవర్గం

గుడివాడ, న్యూస్‌టుడే: తెలంగాణ రాష్ట్రం సికింద్రాబాద్‌లో నిర్వహించిన ఆర్మీ అనుబంధ క్యాంపునకు గుడివాడ అక్కినేని నాగేశ్వరరావు కళాశాల విద్యార్థినులు ఎంపిక కావడం అభినందనీయమని కళాశాల పాలకవర్గ అధ్యక్షుడు ఎల్‌.ఆర్‌.కె.ప్రసాద్‌ పేర్కొన్నారు. ఎన్‌సీసీ క్యాడెట్లు జె.నవీన, ఎం.మానసలను సోమవారం కళాశాలలో అభినందించారు. ప్రిన్సిపల్‌ డాక్టర్‌ పి.జె.ఎస్‌.కుమార్‌, ఎన్‌సీసీ అధికారి లెఫ్టినెంట్‌ ఎండీ.సలీం తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై 19 అర్జీలు

ఫిర్యాదును పరిశీలిస్తున్న కమిషనర్‌ మనోహర్‌

గుడివాడ, న్యూస్‌టుడే: గుడివాడ ఆర్డీవో కార్యాలయంలోని పీజీఆర్‌ఎస్‌లో, పురపాలక సంఘంలో డయల్‌ యువర్‌ కమిషనర్‌, పీజీఆర్‌ఎస్‌లో సోమవారం 19 అర్జీలు వచ్చాయి. బాపులపాడు మండలంలోని వీరవల్లి వీఆర్వోపై, బాపులపాడులో ఓ కుటుంబ సభ్యుల మధ్య స్థల వివాదంపై ఆర్డీవో జి.బాలసుబ్రహ్మణ్యంకు ఫిర్యాదులు అందాయి. పురపాలక సంఘంలో 'డయల్‌ యువర్‌ కమిషనర్‌'లో కమిషనర్‌ మనోహర్‌కు తాగునీరు, వీధిదీపాలపై 10, పీజీఆర్‌ఎస్‌లో 7 ఫిర్యాదులు వచ్చాయి.

ఓటర్ల నుంచి 1976 అర్జీల రాక

గుడివాడ, న్యూస్‌టుడే: గుడివాడ నియోజకవర్గంలో ఆగస్టు 29, 30 తేదీలలో అధికారులు చేపట్టిన సర్‌ ప్రత్యేక కార్యక్రమం సందర్భంగా ఓటర్ల నుంచి 1976 అర్జీలు వచ్చాయి. 254 పోలింగ్‌ కేంద్రాల పరిధిలో.. నూతనంగా ఓటు నమోదుకు ఫారం 6లు 234, ఓట్ల తొలగింపునకు ఫారం 7లు 286, చిరునామా, ఇంటి నంబరు, పేర్లలో అక్షర దోషాల మార్పులకు ఫారం 8లు 1456 అర్జీలు వచ్చాయని అధికారులు తెలిపారు.

మత్తుకు అలవాటు పడితే భవిత నాశనం

మాట్లాడుతున్న సీఐ శ్రీనివాస్

గుడివాడ, న్యూస్‌టుడే: విద్యార్థులు మత్తు పదార్థాలకు అలవాటు పడితే వారి భవిత పూర్తిగా నాశనం అవుతుందని గుడివాడ వన్‌టౌన్‌ సీఐ కొండపల్లి శ్రీనివాస్‌ పేర్కొన్నారు. స్థానిక విశ్వభారతి పాఠశాలలో విద్యార్థులకు సోమవారం అవగాహన నిర్వహించారు. చిన్న వయసులో వాహనాలను నడపడం నేరం అన్నారు. చరవాణి వినియోగం వలన సైబర్‌ నేరాలు అధికం అవుతున్నాయని పిల్లలు వాటికి దూరంగా ఉండాలన్నారు. ర్యాగింగ్‌, పోక్సో చట్టాలను గూర్చి వివరించారు. పాఠశాల ఛైర్మన్‌ పొట్లూరి శ్రీమన్నారాయణ పాల్గొన్నారు.

నెర్రెలిచ్చిన మంచినీటి చెరువు

మంచినీళ్ల కోసం బోరు వేసేది ఇక్కడే..

గుర్రప్ప చెరువు

అవనిగడ్డ, న్యూస్‌టుడే: అవనిగడ్డ గ్రామంలో భూగర్భ జలాలు అందించే వనరైన గుర్రప్ప చెరువు ఎండిపోయి బీటలు వారింది. గతంలో ఇటువంటి పరిస్థితి ఎన్నడూ చూడలేదని ఆ ప్రాంత ప్రజలు వాపోతున్నారు. 10 ఎకరాలకు పైగా విస్తీర్ణంలో ఉన్న ఈ చెరువులో నీటి వనరు వల్ల పరిసర ప్రాంతాలలో భూగర్భ జలాలు వృద్ధి చెందుతున్నాయి. చేతి పంపుల్లో తీపి నీరు వచ్చేది. జిల్లా కలెక్టరు కాలువలకు నీటిని విడుదల చేసిన వెంటనే.. గ్రామాలలో తాగునీటి చెరువులు, పశువులు తాగే నీటి చెరువులు వెంటనే నింపుకోవాలని చెప్పారు. అయినా ఇక్కడి యంత్రాంగం నిర్లక్ష్యం వహించి చెరువును ఎండగట్టారు. నెల రోజులుగా చెరువు చుట్టూ పిచ్చిమొక్కలు తొలగిస్తున్న రెడ్‌ క్రాస్‌ సభ్యులు పంచాయతీ ప్రత్యేకాధికారితో సమావేశమై చెరువులోకి నీరు పెట్టించమని రెండు, మూడు సార్లు కోరారు. అయినా యంత్రాంగం పెడచెవిన పెట్టింది. చెరువులోకి ఇన్‌లెట్‌ తూములు మరమ్మతులు చేయించాలని యంత్రాంగం చెబుతోంది. పరిస్థితిని గ్రామీణ నీటి సరఫరా అధికారుల దృష్టికి తీసుకువెళ్లగా పంచాయతీ అధికారులకు నోటీసులు ఇచ్చినా కూడా చెరువు నింపలేదని చెప్పారు.

పేపర్‌ టీ కప్పులు వాడితే చర్యలు

మాట్లాడుతున్న ట్రైనీ డిప్యూటీ కలెక్టర్‌ నిఖిల, ఈవో మాధవేంద్రరావు

చల్లపల్లి, న్యూస్‌టుడే: టీ స్టాల్‌ నిర్వాహకులు పేపర్‌ టీ కప్పులకు బదులుగా గాజు గ్లాసులను వాడాలని, పేపర్‌ టీ కప్పులు వాడితే చర్యలు తప్పవని ట్రైనీ డిప్యూటీ కలెక్టర్‌ బి.నిఖిల హెచ్చరించారు. సోమవారం మధ్యాహ్నం చల్లపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో టీస్టాల్స్‌, వారపుసంత నిర్వాహకులతో ఈవో పివి. మాధవేంద్రరావు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సింగిల్‌ యూజ్‌ప్లాస్టిక్‌ నిషేధం గురించి ఈవో తెలియజేశారు.

విద్యతోపాటు వృత్తి నైపుణ్యాలు అవసరం

జ్యోతి వెలిగిస్తున్న కరస్పాండెంట్‌ కోదండరామయ్య

గుడివాడ, న్యూస్‌టుడే: విద్యతో పాటు వృత్తి నైపుణ్యాలను కూడా పెంచుకోవాలని వీకేఆర్‌, వీఎన్‌బీ, ఏజీకే ఇంజినీరింగ్‌ కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్‌ వేములపల్లి కోదండరామయ్య పేర్కొన్నారు. కళాశాలలో సోమవారం ఆరంభ్‌ 2026 పేరుతో ఓరియంటేషన్‌ కార్యక్రమం నిర్వహించారు. యువత స్వయం కృతాపరాధాలతో భవితను నాశనం చేసుకుంటున్నారన్నారు. జీవన నైపుణ్యాలను పెంపొందించుకోవాలన్నారు. ప్రిన్సిపల్‌ డాక్టర్‌ ఎస్‌.హెచ్‌.వి.ప్రసాదరావు, డైరెక్టర్‌ బి.కల్యాణ్‌, అధ్యాపకుడు కొల్లిపర దుర్గాప్రసాద్‌ తదితరులు పాల్గొని నూతన విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు.

పేద విద్యార్థులకు రాత పుస్తకాల పంపిణీ

విద్యార్థులకు పుస్తకాలిస్తున్న రమేష్‌

గుడివాడ, న్యూస్‌టుడే: పట్టణంలోని 14వ వార్డు పాముల కాలనీలోని పురపాలక సంఘ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు రాత పుస్తకాలను వార్డు తెదేపా అధ్యక్షుడు ముళ్లపూడి రమేష్‌ చౌదరి సోమవారం పంపిణీ చేశారు. మండల విద్యాశాఖ అధికారి బి.బాలాజీ, ప్రధానోపాధ్యాయిని లోలాక్షి, వార్డు తెదేపా నేతలు పాల్గొన్నారు.

శౌచాలయ సముదాయానికి తొలగిన అడ్డంకులు

మాట్లాడుతున్న ఐలా కమిషనర్‌ దీవెన్‌

గుడివాడ(సత్యనారాయణపురం), న్యూస్‌టుడే: గుడివాడ ఆటోనగర్‌ ప్రాంతంలో కార్మికుల కోసం శౌచాలయ సముదాయం ఏర్పాటు చేయాలని వర్కర్స్‌ యూనియన్‌ రెండేళ్ల కృషి ఫలించింది. యూనియన్‌ వినతితో కలెక్టర్‌ బాలాజీ, ఎమ్మెల్యే వెనిగండ్ల రాము స్పందించారు. ఐలా రూ.2.54 లక్షలు, మిగతా నిధులతో మున్సిపాలిటీ నిర్మాణం చేసే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సోమవారం ఐలా కమిషనర్‌ దీవెన్‌ సమక్షంలో ఆటోనగర్‌ స్థల యజమానులు, కార్మికుల మధ్య జరిగిన సమావేశంలో ఫ్లైఓవర్‌ అనుసంధాన సర్వీసు రోడ్డులోని ఇండస్ట్రియల్‌ పార్కులో, క్యాంటీన్‌ పక్కన శౌచాలయ సముదాయం నిర్మించేందుకు అడ్డంకులు తొలగిపోయాయి.

గుడివాడకు మరో ఆధునిక అగ్నిమాపక వాహనం

అగ్నిమాపక సిబ్బందితో ఎమ్మెల్యే రాము

గుడివాడ, న్యూస్‌టుడే: అగ్ని ప్రమాదాల నివారణ ఆలస్యం కాకూడదని తక్షణం ప్రమాదాల నుంచి ప్రజలను, వారి ఆస్తులను రక్షించాలనే లక్ష్యంతో ప్రభుత్వం రూ.75 లక్షల అధునాతన అగ్నిమాపక వాహనాన్ని మంజూరు చేసిందని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. స్థానిక అగ్నిమాపక కేంద్రంలో అదనంగా ప్రభుత్వం అందించిన రెండవ వాహనాన్ని అధికారులతో కలిసి సోమవారం ప్రారంభించారు. గతంలో అద్దేపల్లి కాంప్లెక్స్‌లో జరిగిన వస్త్రదుకాణాల ప్రమాదంలో అగ్నిమాపక వాహనాలను బయటి నుంచి తెప్పించామన్నారు. దీంతో సమస్యను ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయగా ఈ వాహనాన్ని అందించారన్నారు. పీ4 భాగస్వామ్యంతో అగ్నిమాపక కేంద్రానికి మరిన్ని వసతులు సమకూరుస్తామన్నారు. అధునాతన అగ్నిమాపక వాహనం విశిష్టతను జిల్లా సహాయ అగ్నిమాపక అధికారి జె.ఆంజనేయులు వివరించారు. అగ్నిమాపక కేంద్రంలో రాము మొక్కలు నాటారు. కార్యక్రమంలో లీడింగ్‌ ఫైర్‌మేన్‌ యోగానంద్‌, సిబ్బంది ప్రసాద్‌, కుమార్‌, గోవర్ధన్‌ రెడ్డి, జనసేన నేత బూరగడ్డ శ్రీకాంత్‌, పట్టణ తెదేపా అధ్యక్షుడు పంద్రాజు సాంబయ్య, రూరల్‌ మండల అధ్యక్షుడు వాసే మురళీ తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న విద్యార్థినుల శోభాయాత్ర

శోభాయాత్ర చేస్తున్న విద్యార్థినులు

నిమ్మకూరు (పామర్రు), న్యూస్‌టుడే: నిమ్మకూరులోని గురుకులం విద్యార్థినులు సోమవారం శోభాయాత్ర నిర్వహించారు. వారం రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా తెలుగు, సంస్కృత అకాడమీ ఆధ్వర్యంలో జరుగుతున్న కార్యక్రమాల్లో భాగంగా దీన్ని ఏర్పాటు చేశారు. నిమ్మకూరులోని టీటీడీ సామాజిక భవనంలో జరిగిన విద్యార్థినుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ప్రధానాచార్యులు సాంబశివరావు, మండలి బ్రాహ్మణేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ

గుడివాడ(సత్యనారాయణపురం): పట్టణంలోని గీతాభవన్‌ రోడ్డులోని శ్రీవేణుగోపాల స్వామివారి ఆలయంలో సెప్టెంబర్‌ 4న జరిగే కృష్ణాష్టమి వేడుకల ఆహ్వాన పత్రికలను సోమవారం ఆలయ ఛైర్మన్‌ అంగడాల సతీష్‌, ఈఓ కందుల గోపాలరావుతో కలిసి ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆవిష్కరించారు. ఉత్సవ ఏర్పాట్లను ఎమ్మెల్యేకి వివరించారు.

వడ్డీ రాయితీ విడుదల

మోపిదేవి: గ్రామాలలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘ సభ్యులు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించిన రైతులకు కేంద్ర ప్రభుత్వం 2025-26 సంవత్సరానికి 3 శాతం వడ్డీ రాయితీని విడుదల చేసింది. ఈ మేరకు కేడీసీసీ బ్రాంచి చల్లపల్లి పరిధిలో 9 సంఘాలకు రూ.31,57,354లు, మోపిదేవి బ్రాంచి పరిధిలో 8 సంఘాలకు రూ.10,57348లు వచ్చినట్లు ఆయా శాఖల మేనేజర్లు యలవర్తి నాగ రాజకుమారి, సల్మా తెలిపారు.

నాట్య కళాపీఠంలో రాత పరీక్షలు ప్రారంభం

కూచిపూడి, న్యూస్‌టుడే: శ్రీసిద్ధేంద్ర యోగి కూచిపూడి నాట్యకళాపీఠంలో సోమవారం కూచిపూడి నాట్యంలో ఎంపీఏ 2వ సెమిస్టర్‌ థియరీ పరీక్షలు ప్రారంభమయ్యాయి సాత్వికాభినయం, యక్షగానం కోర్సుల ఒక రోజు సిద్ధాంతం, థియరీ పరీక్ష కూడా నిర్వహించారు. ఎంపీఏ పరీక్షకు 24 మందికి 23 మంది హాజరయ్యారు. 3వ తేదీ వరకూ పరీక్షలు జరుగుతాయి.

వ్యవహారిక భాషకు పట్టంకట్టిన గిడుగు

హరివెంకటశాస్త్రికి గిడుగు పురస్కారం అందజేత

గుడివాడ(సత్యనారాయణపురం), న్యూస్‌టుడే: గ్రాంథిక భాష ఆధిపత్యంలో ఉన్న రోజుల్లో వ్యవహారిక భాష ఆవశ్యకతను గుర్తించి ఉద్యమం నడిపిన మహనీయుడు గిడుగు రామ్మూర్తి పంతులు అని ఏఎన్నార్‌ కళాశాల విశ్రాంత అధ్యాపకులు కోగంటి గాంధీబాబు అన్నారు. తెలుగు భాషా వికాస సమితి ఆధ్వర్యంలో పట్టణంలో సుందరయ్య భవనలో తెలుగు భాషా దినోత్సవం, గిడుగు జయంతి వేడుకల్లో ఆయన మాట్లాడారు. గిడుగు వ్యవహారిక భాషకు తొలి అడుగువేసి విశ్వవ్యాప్తం చేశారన్నారు. మాంటిస్సోరి పాఠశాల విశ్రాంత తెలుగు అధ్యాపకులు హరివెంకటశాస్త్రికి గిడుగు పురస్కారాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌బీ ప్రసాద్‌, కొడాలి శరత్‌బాబు, ఆంజనేయులు, కావూరి శ్రీధర్‌, లంకపల్లి లాజర్‌, ఆర్‌సీపీ రెడ్డి, వెంకటేశ్వరరావు, సయ్యద్‌ గఫార్‌ పాల్గొన్నారు.

చిల్డ్రన్స్‌ పార్కు ఏర్పాటు ప్రశంసనీయం

చిన్నారుల ఆటలు చూస్తున్న ఎస్పీ విద్యాసాగర్‌నాయుడు

చల్లపల్లి, న్యూస్‌టుడే: చిన్నారులు సంతోషంగా, ఉత్సాహంగా ఆడుకునేందుకు చల్లపల్లిలో చిల్డ్రన్స్‌ పార్కును దాతలు ఏర్పాటు చేయడం అభినందనీయమని జిల్లా ఎస్పీ విద్యాసాగర్‌నాయుడు అన్నారు. చల్లపల్లి ఎన్‌.టి.ఆర్‌.పార్కులో శ్రీమంతుక్లబ్‌ ఆధ్వర్యంలో దాతల సహకారంతో అధునాతన ఆటవస్తువులతో ఏర్పాటు చేసిన ఎన్‌.టి.ఆర్‌.చిల్డ్రన్స్‌ పార్కును ఆయన సోమవారం ప్రారంభించారు. పార్కులో మొక్క నాటి నీరు పోశారు. స్వచ్ఛ చల్లపల్లి సారథులు డాక్టర్‌ డి.ఆర్‌.కె.ప్రసాద్‌, డాక్టర్‌ టి.పద్మావతి, అవనిగడ్డ డీఎస్పీ అభిషేక్‌, నేతలు ముమ్మనేని నాని, వీరమాచనేని భవానీప్రసాద్‌, శ్రీమంతుక్లబ్‌ ప్రతినిధులు పాలడుగు రత్నబాబు, దోనేపూడి గోపీకృష్ణ, భానుప్రకాష్‌ పాల్గొన్నారు.

హుండీల ఆదాయం రూ.7.47 లక్షలు

అవనిగడ్డ, న్యూస్‌టుడే: స్థానిక గ్రామదేవత లంకమ్మ అమ్మవారి ఆలయంలో హుండీలను తెరిచి సోమవారం లెక్కించారు. ఏప్రిల్‌ 8వ తేదీ నుంచి సోమవారం వరకు రూ.7,47,151లు ఆదాయం లభించినట్లు ఆలయ ఈవో శ్రీనివాసరావు తెలిపారు. కమిటీ సభ్యులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

వరి సాగు విస్తీర్ణం పెరుగుతూ....

మోపిదేవి, అవనిగడ్డ గ్రామీణం - న్యూస్‌టుడే

అడపాదడపా వర్షాలు కురుస్తుండటం, గోదావరి నీరు పట్టిసీమ ద్వారా వస్తుండటంతో జిల్లాలో వరిసాగు విస్తీర్ణం క్రమక్రమంగా పెరుగుతోంది. నూరు శాతం లక్ష్యానికి 17 శాతం చేరువ కావాల్సి ఉంది. అది కూడా ఆయకట్టు చివర, కాల్వల సామర్థ్యం తక్కువగా ఉన్న భూములు, దాలిపర్రు పంపింగ్‌ పథకం వంటి ప్రాంతాలలో మాత్రమే. ఇంజిన్లతో నీరు పెడితే దుక్కి, నాటుకు ఖర్చు రూ.20వేలు అవుతోందని రైతులు వాపోతున్నారు.

జిల్లాలో విస్తీర్ణం (హెక్టార్లలో)
- ★ మొత్తం సాగు భూమి: 1,60,655
- ★ వెద సాగు : 31,206
- ★ కూలీలతో వేసిన నాట్లు: 1,01,563
- ★ నాట్లు పడాల్సింది : 27,886

★ ఘంటసాల మండలంలో దాలిపర్రు, పాత మాజేరు, పూషడం, మల్లాయచిట్టూరు, కొత్తమాజేరు గ్రామాలలో ఇంకా నాట్లు పూర్తిగా పడలేదు.

అవనిగడ్డ మండలం మోదుమూడిలో ఎరువు వెదజల్లుతున్న రైతు

★ కోడూరు మండలం, అవనిగడ్డ మండలంలోని కొన్ని ప్రాంతాల్లో నారుమడుల్ని పశువులకు వదిలేసిన దృశ్యాలు ఆవిష్కృతమవుతున్నాయి. అవనిగడ్డ మండలంలో 7.5 వేల ఎకరాలు వరి విస్తీర్ణం ఉండగా 3 వేల ఎకరాల్లో నాట్లు పూర్తయ్యాయి.

తూర్పు కాల్వ చమురు యంత్రాల ద్వారా నీటి తరలింపు

దివిసీమలో నాట్లు వేయని పొలాలు

రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్‌ పోటీలకు ఎంపిక

గోగినేనిపాలెం విద్యార్థులతో ఉపాధ్యాయులు

ఎంపికైన నాగాయలంక

ఘంటసాల, న్యూస్‌టుడే: రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్‌ పోటీలకు గోగినేనిపాలెం జడ్పీ పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారని ప్రధానోపాధ్యాయిని కృష్ణకుమారి అన్నారు. అల్లూరి హేమంత్‌, పండుబాబు, పెనుమత్స యామినికుమారి ఎంపికయ్యారని తెలిపారు. వీరిని పీడీ అప్పికట్ల రామారావు, సీఎంసీ ఛైర్మన్‌ కుంపటి జీవన్‌కుమార్‌, మురాల పిచ్చేశ్వరరావు అభినందించారు. వీరు బొబ్బిలిలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని పేర్కొన్నారు.

నాగాయలంక, న్యూస్‌టుడే: నాగాయలంక జిల్లా పరిషత్తు విద్యార్థులు సబ్బినేని ఉష్మిత, కర్రి భవ్య, నడకుదిడి జ్యోతిరాణి, ఎం.దుర్గశ్రీ, పి.సునీసాయి, టి.మేఘన, ఎం.కోమలహరిణి, డి.రాత్విక్‌ వర్ధన్‌, ఆర్‌.కిరణ్‌కుమార్‌ ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు పద్యాల రఘురామయ్య తెలిపారు. ❖ సీనియర్‌ బేస్‌బాల్‌ పోటీల్లో పి.లీలశ్రీ, పి.వల్లిశ్రీ, తమ్ము అనుష, గుంటూరు హాసిని, ఎం.దివ్య, బాతాడి జాహ్నవి, బాదర్ల అక్షయ, కర్రి భవ్య ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు తెలిపారు. వీరు పుట్టపర్తిలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారు. విద్యార్థులను వ్యాయామ ఉపాధ్యాయులు గాజుల లక్ష్మిప్రసాద్‌, కే.శివాజీలను ప్రధానోపాధ్యాయులు అభినందించారు.

భూమి పూజ చేస్తూ..

ఆలయ నిర్మాణానికి శ్రీకారం

అవురుపూడి(కూచిపూడి): అవురుపూడిలో శ్రీబాలా త్రిపురసుందరీ సమేత శ్రీఅమృత లింగేశ్వరస్వామి ఆలయ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఇందుకోసం 10 సెంట్ల స్థలాన్ని ఏనుగు వెంకటేశ్వరరావు, విశాలాక్షి దంపతుల పేరిట కుమార్తెలు అందించారు. గ్రామానికి చెందిన బొప్పూడి రవికుమార్‌ ఆలయానికి అయ్యే ఖర్చు దాదాపు రూ.1 కోటి అందించేందుకు ముందుకు వచ్చారు. దాంతో గురువు సూర్యచంద్రేశ్వరస్వామి భూమి పూజ చేశారు.

బ్లేడుతో కోసుకుని పోలీస్‌స్టేషన్‌లో వీరంగం

గుడివాడ, న్యూస్‌టుడే: గుడివాడ టిడ్కో కాలనీలో రచ్చ చేస్తున్నారని రూరల్‌ పోలీసు స్టేషన్‌కు తరలిస్తే అక్కడ వీరంగం సృష్టించి పోలీసు విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తిపై గుడివాడ టూటౌన్‌ పోలీసులు సోమవారం కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. కాలనీకి చెందిన ఈడే క్రాంతి కుమార్‌, చీమలదండి జ్యోతి, వనవాడి నాగలక్ష్మిలు పక్కవారితో గొడవలు పడుతుండగా వారిని రూరల్‌ పోలీసు స్టేషన్‌కు ఆదివారం రాత్రి తరలించారు. అక్కడ క్రాంతి కుమార్‌ బ్లేడుతో చేయి కోసుకుని పోలీసులను బెదిరించే ప్రయత్నం చేశాడు. దీంతో కానిస్టేబుల్‌ పి.శ్రీనివాసరావు ఫిర్యాదు మేరకు టూటౌన్‌ ఎస్‌.ఐ ఉదయ్‌ భాస్కర్‌ కేసు నమోదు చేశారు.

మత్స్యకారులు సభ్యులుగా చేరాలి

అవనిగడ్డ, న్యూస్‌టుడే: ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పాటు చేసిన జాతీయ మత్స్యకారుల డిజిటల్‌ ప్లాట్‌ఫారంలో సభ్యులుగా చేరాలని సంప్రదాయ మత్స్యకారుల సేవా సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లకనం నాగాంజనేయులు మత్స్యకారులకు విజ్ఞప్తి చేశారు. సోమవారం ఆయన మత్స్యకారుల సామాజిక భవనంలో విలేకరులతో మాట్లాడుతూ దీనివలన మత్స్య రంగానికి సంబంధించిన అన్ని కేంద్ర ప్రభుత్వ పథకాలు, సబ్సిడీలు, ఉచిత బీమా, ఇతర ప్రయోజనాలు మత్స్యకారులకు నేరుగా అందుతాయని తెలిపారు. 18 ఏళ్లు నిండి మత్స్య వృత్తిపై ఆధారపడిన యువకులు, మహిళలు కూడా సభ్యులుగా చేరే అవకాశం కేంద్ర ప్రభుత్వం కల్పించిందన్నారు. కర్రి కృష్ణమూర్తి, మచ్చా వెంకటేశ్వరరావు, నాగిడి అమలేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాద బాధిత కుటుంబానికి సాయం

చల్లపల్లి, న్యూస్‌టుడే: చల్లపల్లిలో అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధిత కుటుంబానికి ఇండియన్‌ రెడ్‌క్రాస్‌ సొసైటీ చల్లపల్లి సబ్‌బ్రాంచ్‌ ఆధ్వర్యంలో సాయమందించారు. వంట సామగ్రి కిట్‌, రగ్గులను తహసీల్దార్‌ డి.వనజాక్షి అందజేశారు. రెడ్‌క్రాస్‌ సంస్థ జిల్లా ఛైర్మన్‌ డాక్టర్‌ డి.ఆర్‌.కె ప్రసాద్‌ రూ.5వేలు నగదు సాయం చేశారు. నడకుదురు లీలాబ్రహ్మేంద్ర, పేరం మధుసూదనరెడ్డి, జిలానీ, హరిప్రసాద్‌, బత్తుల ప్రసాద్‌, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిని నింపేవారే గురువు

ఉత్తమ వ్యాయామోపాధ్యాయుడుగా వెంకటనారాయణను సన్మానిస్తున్న డీఈవో సుబ్బారావు

పమిడిముక్కల, న్యూస్‌టుడే: విద్యార్థుల్లో క్రమశిక్షణ, పట్టుదల, క్రీడా స్ఫూర్తి నింపేవారే నిజమైన గురువు అని కృష్ణాజిల్లా విద్యాశాఖ అధికారి సుబ్బారావు తెలిపారు. జాతీయ క్రీడా దినోత్సవం పురస్కరించుకుని జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో ఉత్తమ వ్యాయామ ఉపాధ్యాయ బహుమతి ప్రదానోత్సవంలో పాల్గొని ఆయన మాట్లాడారు. వ్యాయామ ఉపాధ్యాయులు క్రీడాకారుల్లో ఉన్న ప్రతిభను వెలికితీసి వారిని చదువులో ఆటల్లో ముందు ఉంచటం జరుగుతుందని చెప్పారు. కృష్ణాజిల్లా స్కూల్‌ గేమ్స్‌ ప్రధాన కార్యదర్శి అరుణ మాట్లాడుతూ పట్టుదలకు మారు పేరు వెంకటనారాయణ అని జిల్లాలో ఎక్కడా లేని విధంగా హాకీకి ప్రాధాన్యత ఇచ్చి స్కూల్‌ గేమ్స్‌లో జాతీయ క్రీడాకారులను తయారు చేయటం గొప్ప విషయంగా వెల్లడించారు. ఉత్తమ వ్యాయామోపాధ్యాయుడిగా నారాయణను సన్మానించారు. డీవైఈవో శేఖర్‌ సింగ్‌ పాల్గొన్నారు.

సమాజ సేవతోనే గుర్తింపు

తోట్లవల్లూరు, న్యూస్‌టుడే : విధి నిర్వహణ తోపాటు సమాజ సేవతోనే గుర్తింపు లభిస్తుందని ఎంపీడీవో రవికాంత్‌ పేర్కొన్నారు. మండల పరిషత్తు కార్యాలయంలో ఏవోగా విధులు నిర్వహిస్తున్న ఉదయభాస్కర్‌ సోమవారం ఉద్యోగ విరమణ చేశారు. స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో ఆయనకు సన్మానం నిర్వహించారు. ఎంపీపీ రాజామణి, జడ్పీటీసీ సభ్యుడు రామ్మోహన్‌రెడ్డి, డిప్యూటీ ఎంపీడీవోలు శాంసన్‌బాబు, వెంకటేశ్వరమ్మ, ఎంఈవో-1 వెంకటేశ్వరరావు, ఏవో శ్రీదేవి, తహసీల్దార్‌ కుసుమకుమారి పాల్గొన్నారు.

ఇన్‌ఛార్జి ఎంపీడీవోకు ఘన సత్కారం

కోడూరు, న్యూస్‌టుడే: కోడూరు మండల ఇన్‌ఛార్జి ఎంపీడీవో పి.సత్యనారాయణ పదవీ విరమణ సందర్భంగా మండల పరిషత్తు కార్యాలయంలో సోమవారం కార్యాలయ ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు. జడ్పీటీసీ సభ్యులు యాదవరెడ్డి వెంకట సత్యనారాయణ, ఎంపీపీ కొండవీటి వెంకటకుమారి, నారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

పాలసేకరణ కేంద్ర భవనం ప్రారంభం

శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న కృష్ణారెడ్డి తదితరులు

పామర్రు, న్యూస్‌టుడే: పామర్రులోని పాలసేకరణ కేంద్రం పై అంతస్తులో రూ.2.20 లక్షలతో ఆధునికీకరించిన గదులను కృష్ణా మిల్క్‌ యూనియన్‌ సభ్యుడు బొమ్మారెడ్డి కృష్ణారెడ్డి సోమవారం ప్రారంభించారు. శిలాఫలకాన్ని ఎంసీసీ మేనేజరు చిత్తూరి దామోదర కృష్ణ గోపీనాథ్‌తో కలిసి ఆయన ఆవిష్కరించారు. రమేష్‌బాబు, కార్యదర్శి శ్రీహరి, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

తెదేపా నాయకుడి మృతి

ఐలూరు (తోట్లవల్లూరు), న్యూస్‌టుడే : తెదేపా నాయకుడు **అప్పికట్ల వెంకటస్వామి(70)** సోమవారం అనారోగ్య సమస్య కారణంగా మృతి చెందారు. ప్రస్తుతం ఆయన శ్రీ రామలింగేశ్వరస్వామి దేవస్థానం బోర్డు ఛైర్మన్‌గా ఉన్నారు. తెదేపాలో కీలక నేతగా పనిచేస్తూ ఇటీవల అస్వస్థతకు గురై మృతి చెందారని నాయకులు తెలిపారు. ఆయన మృతిపట్ల తెదేపా మండల అధ్యక్షుడు వీరపనేని శివరామప్రసాద్‌ తదితరులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

ప్రాజెక్టు ప్రారంభోత్సవంలో విక్కుర్తి

ముఖ్యమంత్రితో విక్కుర్తి

అవనిగడ్డ, న్యూస్‌టుడే: పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు మొదటి దశ ప్రారంభ చారిత్రక కార్యక్రమంలో అవనిగడ్డ నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి విక్కుర్తి శ్రీనివాసరావు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రులతో కలసి పాల్గొన్నారు.

4న శ్రీకృష్ణాష్టమి వేడుకలు

కూచిపూడి, న్యూస్‌టుడే: కూచిపూడిలోని శ్రీ రుక్మిణీ సత్యభామ సమేత శ్రీరాజగోపాలస్వామి ఆలయంలో ఈనెల 4న శ్రీ కృష్ణాష్టమి వేడుకలు నిర్వహిస్తున్నట్లుగా ఆలయకమిటీ తెలిపింది. పెదముత్తేవిలోని శ్రీకృష్ణాశ్రమంలో ముముక్షుజన మహాపీఠాధిపతి ముత్తేవి గౌరకృష్ణ ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరుగుతాయని చెప్పారు.

పూర్వ విద్యార్థులకు సన్మానం

చల్లపల్లి, న్యూస్‌టుడే: చల్లపల్లి రాజా కళాశాల పూర్వ విద్యార్థుల అసోసియేషన్‌ ఆధ్వర్యంలో పలువురికి సన్మానం జరిగింది. పంద్రాగస్టు వేడుకల సందర్భంగా ఉత్తమ సమాజ సేవకునిగా ప్రశంసాపత్రం పొందిన ఐవీఎం అధినేత డా.వేములపల్లి సురేష్‌, ఉత్తమ కార్యదర్శిగా ప్రశంసాపత్రం పొందిన చల్లపల్లి ఈవో మాధవేంద్రరావు, సీపీఐ జిల్లా కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికైన అడ్డాడ ప్రసాద్‌బాబు, లయన్స్‌క్లబ్‌ కార్యదర్శిగా ఎన్నికైన ఉప్పల నాంచారయ్యలను సన్మానించారు. అసోసియేషన్‌ వ్యవస్థాపకులు టి.సాంబశివరావు, కేతన సత్యనారాయణ, మేక రామకృష్ణ, కొల్లూరి కృష్ణ, పాగోలు దుర్గాప్రసాద్‌, వేములపల్లి అనిల్‌, రాజశేఖర్‌, జిలానీ, పోతురాజు, సురేష్‌, రమేష్‌ తదితరులు పాల్గొన్నారు.

LIC 70 70వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
LIC ఆఫ్‌ ఇండియా 70 సంవత్సరములు పూర్తిచేసుకున్న సందర్భంగా ప్రియమైన పాలసీదారులకు, ఏజెంట్‌ మిత్రులకు, డెవలప్‌మెంట్‌ ఆఫీసర్స్‌కు, అవనిగడ్డ బ్రాంచ్‌ మేనేజర్‌ గారికి మా బ్రాంచ్‌ సిబ్బందికి, శ్రేయోభిలాషులకు అందరికీ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ..
చుండూరు నిరూప్‌
ఏజెంట్‌ కోడ్‌: 01410-67F, 4సార్లు MDRT ఏజెంట్‌ & DM క్లబ్‌ మెంబర్‌
LIC కి సంబంధించి ఎటువంటి సర్వీసులైనా సంప్రదించగలరు.
✆ 96767 88601

55వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
గత 55 సం॥లుగా ఖాతాదారులకు విశేష సేవలందిస్తున్న ఘంటశాల యూనియన్‌ బ్యాంక్‌ ఆఫ్‌ ఇండియా వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ..
వీరమాచనేని శ్రీహరి
యూనియన్‌ బ్యాంక్‌ ఆఫ్‌ ఇండియా లీగల్‌ అడ్వయిజర్‌ మరియు న్యాయవాది అవనిగడ్డ మరియు మొవ్వ
✆ 94415 82586

55వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
గత 55 సం॥లుగా ఖాతాదారులకు విశేష సేవలందిస్తున్న ఘంటశాల యూనియన్‌ బ్యాంక్‌ ఆఫ్‌ ఇండియా బ్రాంచ్‌ మేనేజర్‌ N. లోవరాజు గారికి, సిబ్బందికి మా హృదయపూర్వక వార్షికోత్సవ శుభాకాంక్షలు.
శ్రీ నిర్మల డెయిరీ ఫామ్‌, చల్లపల్లి
ప్రొప్రయిటర్‌: దాసరి రామ్‌మోహన్‌రావు ✆ 92929 05118

55వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
గత 55 సం॥లుగా ఖాతాదారులకు విశేష సేవలందిస్తున్న ఘంటశాల యూనియన్‌ బ్యాంక్‌ ఆఫ్‌ ఇండియా బ్రాంచ్‌ మేనేజర్‌ N. లోవరాజు గారికి, సిబ్బందికి మా హృదయపూర్వక వార్షికోత్సవ శుభాకాంక్షలు.
కాకుమాని రంగారావు, ఘంటశాల

(c) eenadu